


# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, మంగళవారం 24-08-2021 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 44 సంచిక : 295 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### నిర్మాణ సామగ్రిలో

# నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

### ఇళ్లు కట్టి ఇచ్చే పనులు అక్టోబర్ 25 నుంచి ప్రారంభం కావాలి

### డిసెంబర్ 2021 నాటికల్లా ఈ ఇళ్లు లబ్ధిదారులకు అందిస్తాము

### పేదలందరికీ ఇళ్లు, ఇంటి స్థలాల పంపిణీపై సమీక్ష



అమరావతి: పేదలందరికీ ఇళ్లు, ఇంటి స్థలాల పంపిణీపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. జగనన్న కాలనీలు, మౌలిక వసతులపై సమీక్షించారు. మంత్రులు ధర్మాన కృష్ణదాస్, బొత్స సత్యనారాయణ, శ్రీరంగనాథరాజు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ... "నిర్మాణ సామగ్రిలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి. విద్యుదీకరణకు అవసరమైన సామాగ్రి కూడా అందుబాటులో ఉంచాలి. ఇళ్ల కట్టి ఇచ్చే పనులు అక్టోబర్ 25 నుంచి ప్రారంభం కావాలి. జగనన్న కాలనీల్లో ఇంటర్నెట్ సదుపాయం ఉండాలి. 90 రోజుల్లోగా అర్హులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయాలి" అని అన్నారు. టిడ్కో ఇళ్లపైన సీఎం సమీక్ష సందర్భంగా.. ఫేజ్-1లో భాగంగా 85,888 ఇళ్ల పనులు పూర్తి చేశామని అధికారులు తెలిపారు. ఈ కాలనీల్లో మౌలిక వసతుల పనులు ముమ్మరంగా సాగుతున్నాయని, డిసెంబర్ 2021 నాటికల్లా ఈ ఇళ్లు లబ్ధిదారులకు అందిస్తామని చెప్పారు. పట్టణాలు, నగరాల్లోని మధ్యతరగతి ప్రజలకు సరసమైన ధరలకే ప్లాట్లు పథకాన్ని కూడా ముఖ్యమంత్రి సమీక్షించారు. దాదాపు 3.94 లక్షల ప్లాట్లకు డిమాండ్ ఉందని అధికారులు తెలిపారు. 150, 200, 250 గజాల విస్తీర్ణంలో ప్లాట్లు.. వివిధ రకాలుగా భూముల గుర్తింపు, సమీకరణ చేస్తున్నామని తెలిపారు. విజయదశమి నాటికి కార్యాచరణ సిద్ధంచేసి అమలు తేదీలు ప్రకటించాలని సీఎం ఆదేశించారు. వైఎస్సార్ జగనన్న కాలనీలు, టిడ్కో ఇళ్లు, ఎంఐజీ లే అవుట్లు, 90 రోజుల్లో ఇళ్లపట్టాల కార్యక్రమాలపై సీఎం వైఎస్ జగన్ సమీక్షించారు. ఇళ్ల నిర్మాణ సామగ్రికి రివర్స్ టెండరింగ్ ద్వారా రూ.5,120 కోట్లు ఆదా చేసినట్లు అధికారులు తెలిపారు. ఒక్కో ఇంటి నిర్మాణ సామగ్రికి దాదాపుగా రూ.32 వేలు ఆదా అయ్యిందని అధికారులు వివరించారు. లబ్ధిదారుల కోరిక మేరకు వారికి నిర్మాణ సామగ్రిని పంపిణీ చేస్తున్నట్లు తెలిపిన అధికారులు దీనికోసం ప్రత్యేక యాప్ రూపొందించామని పేర్కొన్నారు. విద్యుదీకరణకు అవసరమైన నాణ్యమైన సామగ్రిని కూడా లబ్ధిదారులకు అందుబాటులో ఉంచేలా ప్రయత్నాలు చేయాలని సీఎం జగన్ తెలిపారు. ఆప్షన్ 3 కింద, అంటే ప్రభుత్వమే కట్టించి ఇవ్వాలన్న ఆప్షన్ ఎంపిక చేసుకున్న వారికి ఇళ్లు కట్టించి ఇచ్చే పనులు అక్టోబరు

తరువాయి 2లో..



ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 150వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి క్యాంప్ కార్యాలయంలో పూలతో నివాళులర్పించిన ముఖ్యమంత్రి వైయస్.జగన్. సీఎంతో పాటు పాల్గొని నివాళులర్పించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్.

# 'ఆంధ్రకేసరి' కి ఘన నివాళులు

### జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున



విశాఖపట్నం : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి, 'ఆంధ్రకేసరి' టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి పురస్కరించుకొని సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలవేసి జిల్లా కలెక్టరు, డా. ఎ. మల్లిఖార్జున ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్లు ఎం.వేణు గోపాల్ రెడ్డి, పి. అరుణ్ బాబు, కల్పనా కుమారి, డి.ఆర్.ఓ, పలువురు జిల్లా అధికారులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

### ముఖ్యమంత్రి హక్కుగా అందిస్తున్న సాధికారతను

# మహిళలు అందిపుచ్చుకోవాలి

### మహిళా కమిషన్ ఛైర్-పర్సన్ వాసిరెడ్డి పద్మ



విశాఖపట్నం : రాష్ట్రం లో మహిళా సాధికారత సాధించుటకు అమలు చేస్తున్న విధానాలను మహిళా లోకం అందిపుచ్చుకోవాలని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్-పర్సన్ శ్రీమతి వాసిరెడ్డి పద్మ పిలుపునిచ్చారు. విశాఖపట్నం రెండు రోజుల పర్యటనకు వచ్చిన ఆమె ఏ.యూ. ప్లాటినమ్ జూబ్లీ వసతి గృహంలో విలేకరులతో మాట్లాడారు. "ఆమె" అంటే అర్ధ భాగం, హక్కుల్లో కూడా సగభాగం అని గుర్తించిన ఏకైక ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డే నని తెలిపారు. మహిళల్లో చైతన్యం కలిగించి మహిళా సాధికారికతను సాధించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా మహిళా కమిషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రంగాల మహిళా ప్రముఖులతో సదస్సులు చర్చా గోష్టులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విశాఖపట్నం లా కాలేజీ కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం IAS, మహిళా అధికారులు, స్థానిక సంస్థల ప్రతినిధులు, మహిళా ఎమ్మెల్యేలు, ఎం.పిలు, వివిధ రంగాల ప్రముఖులతో మహిళా సాధికారత పై చర్చా గోష్టి జరుగుతుందని పద్మ తెలిపారు. మహిళల రక్షణ కు ఒక పటిష్ట యంత్రాంగంను ఏర్పాటు చేసి మహిళల చేతుల్లో పెట్టారని అన్నరు. యాప్, పోలీస్ స్టేషన్లు, గ్రామ సచివాలయ మహిళా పోలీసు, వాలంటీర్ల

తరువాయి 2లో..

### రోడ్డు ప్రమాదంలో

# నలుగురు పోలీసులు మృతి



పలాస : శ్రీకాకుళం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పలాస మండలం సున్నాదేవి జాతీయ రహదారిపై జరిగిన ఈ దుర్ఘటనలో నలుగురు

తరువాయి 2లో..



పలాస మండలం సుమ్మాదేవి గేట్ వద్ద పోలీసులు ఎస్కార్ట్ బొలెరో వాహనం ప్రమాదానికి గురైంది . ఈ ప్రమాదంలో నలుగురు ఏఆర్ కానిస్టేబుళ్లు అక్కడికక్కడే మృతిచెందగా మరో కానిస్టేబుల్ కు తీవ్ర గాయాలయ్యాయి. మందస మండలం

తరువాయి 2లో..

# స్పందన లో వచ్చిన పిటిషన్ల ను అధికారులు వెంటనే పరిష్కరించాలి

### మండల స్థాయిలో వచ్చిన పిటిషన్లను అక్కడే పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున

విశాఖపట్నం : జిల్లాలో వివిధ కార్యాలయాలలో పెండింగులో ఉన్న గ్రీవెన్స్ పిటిషన్లను వెంటనే పరిష్కరించి నివేదికలను పంపాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరు 'స్పందన' లో వచ్చిన పిటిషన్లు, పెండెన్సీ పై అధికారులతో సమీక్షించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖల జిల్లా అధికారులు, శుక్రవారం నాడు వారి శాఖలో పెండింగులో ఉన్న పిటిషన్ల ను పరిశీలించి వాటిని పరిష్కరించి నివేదికలను పంపాలన్నారు. ఎస్.ఎల్.ఎ పరిధి దాటి పెండింగులో ఉండటంపై, సంబందిత శాఖల అధికారులతో సమీక్షిస్తూ, దానికి కారణాలు ఏమిటని ప్రశ్నించారు. వెంటనే వాటని పరిష్కరించాలన్నారు. ఇతర శాఖల ఫిటిషన్లు వస్తే వెంటనే డి.ఐ.ఓ కు తెలియజేసి, వాటిని పంపివేయాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలలో వివిధ శాఖలకు సిబ్బంది ఉన్నారని, అక్కడి సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కరించేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. సోమవారం ఉదయం జిల్లా కలక్టరు ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు. వాటిని పరిశిలించి

తరువాయి 2లో..





## అగ్రిగోల్డ్ బాధితులకు అండగా ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి



మధురవాడ : పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలు పది రూపాయలు నుండి వందల రూపాయల వరకు కష్టపడి సంపాదించిన దానిని అగ్రిగోల్డ్ అనే సంస్థలో దాచుకుంటే అగ్రిగోల్డ్ డైరెక్టర్లు, యాజమాన్యం ప్రజలను మోసం చేసి దోచుకున్న అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని వైసీపీ శ్రేణులు మండి పడ్డారు, ఈ సందర్భంగా సోమవారం జీవీఎంసీ జోన్ 2 పరిధి జోనల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు ప్రజలకు అండగా ఉండాల్సింది పోయి వారి ఆస్థులను దోచుకుందామని సతవిదాల ప్రయత్నించారు అని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు అగ్రి గోల్డ్ బాధితులకు జగన్ ప్రభుత్వం వారి అకౌంట్లలోకి డబ్బులు జమ చేస్తుందని హర్షం వ్యక్తం చేసారు. మాట తప్పను మడమ తిప్పను అని చెప్పి వాటిని తూచ తప్పక అమలు చేసిన వారు ఎవరైనా ఉన్నారు.

అంటే అది తమ ప్రియతమనేత రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మాట తప్పక నీతి నిజాయితీ చిత్తశుద్ధితో పేదల కళలను సాకారం చేసి వారి కల్లలో ఆనందాన్ని నింపి వారికి రావలసిన డబ్బును ప్రభుత్వమే ఇవ్వడం గొప్ప విషయమని అన్నారు.

ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు గాదె రోసిరెడ్డి, ఈఎన్ఎస్ చంద్ర రావు, పిళ్ళా సత్యనారాయణ, బగాది లక్ష్మణ్, పోతిన ఎల్లాజీ, సంజీవ్ యాదవ్, మహిళా నాయకురాలు రజిని తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహాలు విక్రయానికి అనుమతులు ఇచ్చి ఆదుకోండి

**- జిల్లా విగ్రహ తయారీదారుల విజ్ఞప్తి - బీజేపీ నేతలతో కలిసి కలెక్టర్ కు విజ్ఞప్తి**



దేవరాపల్లి : జిల్లాలో అనేక దేవతామూర్తుల విగ్రహాలను తయారు చేసిన వాటిని విక్రయించు కునే లా అనుమతులు ఇచ్చి మా జీవనోపాధికి సహకరించాలని జిల్లా విగ్రహాల తయారీ దారులు కోరుతున్నారు. బిజెపి నేత ఎమ్మెల్సీ మాధవ్, జిల్లా ఇంచార్జ్ ప్రకాష్ రెడ్డి, మాడుగుల అసెంబ్లీ కన్వీనర్ భరణికం అప్పలకొండ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు, విగ్రహ తయారీదారులు మాట్లాడుతూ ఏడాది పొడవునా విగ్రహాలు తయారు చేసి వాటి అమ్మకాలు లేక జిల్లాలో సుమారు ఐదు వందల కుటుంబాలు జీవనోపాధి కోల్పో తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక దేవతా మూర్తుల విగ్రహాలు తయారు చేసే పనిలో వేల మంది కళాకారులు కృషి ఉందన్నారు. గత రెండేళ్లుగా కరుణ దృశ్య విగ్రహాలు అమ్ముడు పోలేదని వాపోయారు. ఈ ఏడాదైనా కరుణ పరిస్థితులకు అనుగుణంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సూచించిన మార్గదర్శక సూత్రాలను పాటిస్తూ విగ్రహాలు అమ్మకాలకు అనుమతి ఇచ్చి తమ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. వీరి వెంట బిజెపి జిల్లా కార్యదర్శి డి పరమేశ్వర్, మండల కార్యదర్శి కొమర అప్పారావు, శాలి వాహన సంఘం, వినాయక హస్త కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు ఉడుము ఈశ్వరరావు తదితరులు ఉన్నారు.

## చేతి బోర్లను ప్రారంభించిన నగర మేయర్



విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి సోమవారం 2వ జోన్ నందు 11వ వార్డు పరిధిలో రెండు మంచినీటి చేతి బోర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ జివిఎంసి నిధుల నుండి రూ.19.50 లక్షల వ్యయంతో ఐదు వార్డులలో ఒక్కొక్క వార్డుకు నాలుగు బోర్లు చొప్పున 20 బోర్లు మంజూరు చేయడమైనదని, ప్రస్తుతం 11వ వార్డులో రెండు బోర్లు ప్రారంభించామని త్వరలోనే మిగిలిన బోర్లను ప్రారంభిస్తామని మేయర్ తెలిపారు.

## 56 సచివాలయాల్లో 76 వేల మందికి కోవిడ్ వ్యాక్సినేషన్

***- జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్***



శ్రీకాకుళం : జిల్లాలో కోవిడ్-19 వ్యాక్సినేషన్ కార్యక్రమం ముమ్మరంగా జరుగుతున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ వెల్లడించారు. సోమవారం స్పందన కార్యక్రమం అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో 56 సచివాలయాల్లో 76 వేల మందికి కోవిడ్ వ్యాక్సినేషన్ కార్యక్రమం జరుగుందన్నారు. జిల్లాలోని అన్ని సచివాలయాలలో వ్యాక్సినేషన్ కార్యక్రమం జరుగుతుందని, 12 గంటల సమయం వరకు 10 వేల మందికి వ్యాక్సినేషన్ జరుగిందని చెప్పారు. రానున్న రెండు మూడు రోజులూ వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు. 18 సంవత్సరాల వయసు దాటిన వారంతా కోవిడ్ వ్యాక్సిన్ వేసుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. జిల్లాలోని అన్ని సచివాలయాల్లో వ్యాక్సినేషన్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

**అందరూ ఖాదీ వస్త్రాలు వాడాలి**

**- జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్**

జిల్లాలో చేనేత కార్మికులను ప్రోత్సహించేందుకు అందరూ ఖాదీ వస్త్రాలు ధరించాలని ఆయన పిలుపు నిచ్చారు. పొందూరు, తదితర మండలాల్లో కలిపి 6 వేల మంది చేనేత కార్మికులు ఉన్నట్లు చెప్పారు. పొందూరు ఖాదీకి ఒక ప్రత్యేకత ఉందని, అందరిని అవగాహన కల్పించేందుకు ముందుగా అధికారులు ప్రతీ సోమవారం ఖాదీ వస్త్రాలు ధరించి చేనేత కార్మికులను ప్రోత్సహించే విధంగా ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. చేనేత వస్త్రాల ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి అందులో చేనేత కార్మికులు తయారు చేసిన వస్త్రాలు ఉంటాయన్నారు. అందరూ కొనుగోలు చేసి చేనేత కార్మికులను ప్రోత్సహించి ఆదుకోవాలన్నారు. ప్రజలు కూడా వారంలో ఒక రోజు ఖాదీ వస్త్రాలు ధరించి కార్మికులను ప్రోత్సహించిన వారమవుతామన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

ములగాడ : జీవీఎంసీ 58వ వార్డు పరిధి రామ్‌నగర్ ప్రాంతంలో విశాఖ పశ్చిమ తెదేపా ఎమ్మెల్యే పి. గణబాబు సోమవారం పర్యటించారు. ఇక్కడ సమస్యలను కాలనీ వాసులను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్యకర్తలతో కొంతసేపు సమావేశమయ్యారు. మాజీ గ్రామ ప్రెసిడెంట్ రామచంద్రరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారని తెలుసుకుని ఆయన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వార్డు టీడీపీ అధ్యక్షుడు కోరాడ శ్రీనివాస్, శ్రీను, రామ్‌మోహన్‌నాయుడు, నీలాపు జోగి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంధ్ర కేసరి 150వ జన్మదిన వేడుకలు




మధురవాడ: సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమర యోధుడు, ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి. నిరుపేద కుటుంబంలో పుట్టి, వారాలు చేసుకుంటూ చదువుకుని, ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి అయిన ధీరోదాత్తుడు, టంగుటూరి ప్రకాశం పంతులు అని వ్యక్తలు కొననయాడారు. మధురవాడ వివేకానంద కోలనీలో తెన్నేటి విశ్వనాధం స్మారక సమితి ఆధ్వర్యంలో సోమవారం ఆంధ్రకేశరి 150వ జయంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా దూర్వాసుల భాస్కరమూర్తి ఆంధ్రకేశరి చిత్రపఠానికి పూలమాల వేశి అంజలి ఘటించి అనంతరం మాట్లాడుతూ 1872 ఆగష్టు 23న పేదకుటుబంలో పుట్టి వారాల అబ్బాయిగా లా చదివి ఉమ్మడి మదరాసు రాష్ట్రంలో లాయరుగా స్థిరపడిన, స్వాతంత్ర సంగ్రామం లో గోబ్యాక్ సైమన్ కమీషన్ ఉద్యమంలో పోలీసుల తుపాకులకు తన గుండెను ఎదురొడ్డి నిలచి ఆంధ్ర కేశరిగా ఆంధ్రుల గుండెలలో భీతేరుగని వీరునిగా శాశ్వతంగానిలచిపోయిన గొప్పదేశభక్తుడు అని అన్నారు. గాంధీజి పిలుపుతో భారత స్వాతంత్ర పోరాటానికే వెచ్చించారని పేర్కొన్నారు. డా.రమేష్ అధ్యక్షతవహించిన ఈ సభలో మల్లువలస జగధీశ్వరరావు, శ్రీపాద కొమ్మాజ్యోస్యుల ప్రసాద్ అప్పారావు , పి ఆశాజ్యోతీ యం సత్యవతి, తోటపల్లి శివకుమార్ నరేష్ తదితరులు పాల్గున్నారు.

## అగ్రి గోల్డ్ బాధితులకు అండగా నిలిచింది జగన్ ఒక్కడే

**- ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి**



గాజువాక: పాదయాత్ర సందర్భంగా అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన మాటకు కట్టుబడి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వారి ఖాతాల్లో నగదు జమ చేస్తూ ఆదుకుంటున్నారని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేపు (24న) రూ.20 వేలలోపు డిపాజిట్‌దారులకు రాష్ట్ర ప్రభుత్వం నగదు జమ చేయనుందని తెలిపారు. ఈ నెల 19 వరకూ 7.76 లక్షల మంది డిపాజిట్‌దారులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. రూ.10 వేలలోపు డిపాజిట్ చేసిన వారికి ఇప్పటికే రూ.240 కోట్లను ప్రభుత్వం చెల్లించిందని గుర్తు చేశారు. అగ్రిగోల్డ్ ఆస్తులను (హాయ్ ల్యాండ్ ) కాజేసేందుకు నాడు చంద్రబాబు ప్రభుత్వం ప్రయత్నిస్తే జగన్మోహన్ రెడ్డి సీఎం అయ్యాక బాధితులను ఆదుకున్నారన్నారు. 300 మంది అగ్రిగోల్డ్ డిపాజిట్ దారుల ఆత్మహత్యలకు చంద్రబాబె కారణమని ఆరోపించారు. ఒక ప్రైవేటు సంస్థ ప్రజలను మోసం చేస్తే ప్రభుత్వం ఆదుకున్న పరిస్థితులు ఎక్కడ లేవని ఒక్క జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం మాత్రమే ఆదుకుందన్నారు. డిపాజిట్ దారులను ఆదుకునేందుకు సీఎం జగన్ మొదటి విడతలో 240 కోట్లు విడుదల చేస్తే రెండవ విడతలో రూ.500 కోట్లు బాధితులకు అందజేసేందుకు సిద్ధం చేసాడన్నారు. ఈ ప్రెస్ మీట్లో గాజువాక నియోజకవర్గ ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి, డీసీమ్స్ చైర్మన్ పల్లా చిన తల్లి,తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద వృద్ధులకు గొడుగులు పంపిణీ



సింహాచలం: 98వ వార్డ్ పరిది విజినిగిరిపాలెం గ్రామంలో సామాజిక కార్యకర్త విజినిగిరి. బాలభానుమూర్తి ఆధ్వర్యంలో వర్షాలు మరియు ఎండలను దృష్టిలో ఉంచుకొని నిరుపేద వృద్ధులకు ఉచితంగా గొడుగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలభానుమూర్తి మాట్లాడుతూ తన తండ్రి వర్ధంతి రోజున ప్రతి సంవత్సరం తమ కుటుంబ సభ్యులు ఒక సేవా కార్యక్రమం చేయడం ఆనవాయితీగా వస్తుందని అందులో భాగంగానే తండ్రి కీ" శే" విజినిగిరి.అప్పారావు ఐదవ వర్ధంతి సందర్భంగా నిరుపేద వృద్ధులకు గొడుగులు పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజినిగిరి.సత్యసురేంధ్ర ఫాల్గున్నారు.

మొదటి పేజీ తరువాయి

## నిర్మాణ సామగ్రిలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

25 నుంచి ప్రారంభం కావాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ఈలోగా అందుకు అవసరమైన సన్నాహకాలను పూర్తిచేయాలని స్పష్టం చేశారు. జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి డీపీఆర్‌లు సిద్ధం చేశామని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. కాలనీల్లో ఇంటర్నెట్ సదుపాయం కూడా ఉండాలని సీఎం స్పష్టం చేశారు. 90 రోజుల్లోగా ఇళ్లపట్టాలు ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. పట్టణాలు, నగరాల్లోని మధ్యతరగతి ప్రజలకు సరసమైన ధరలకే ప్లాట్లు పథకాన్ని కూడా సీఎం సమీక్షించారు.

## స్పందన లో వచ్చిన పిటీషన్ల ను అధికారులు వెంటనే పరిష్కరించాలి

సంబంధిత శాఖల అధికారులతో చర్చించారు. వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సోమవారం నాడు లో 214 పిటిషన్లు అందాయి. మండలాలలో ఉ.9.30 కల్లా స్పందనకు హాజరు కావాలి : వివిధ మండలాలలో అధికారులు, సిబ్బంది ప్రతీ సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమానికి ఉదయం గం.9-30 కల్లా హాజరు కావాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా మండల కార్యాలయంలో , స్పందన కార్యక్రమానికి పలువురు హాజరు కాక పోవడం పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలాలలో అక్కడి ప్రజల సమస్యలను పరిష్కరిస్తే జిల్లా వరకు రారన్నారు. రెవెన్యూ డివిజనల్ అధికారులు, , డి.ఎల్.డి.ఓ.లు , తాహసీల్దారులు, ఎం.పి.డి.ఓ. లు, ఈ విషయం పై శ్రద్ద వహించాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్లు, ఎం.వేణుగోపాలరెడ్డి, పి.అరుణ్ బాబు, ఎ.సి.పి. శిరీష, రెవెన్యూ డివిజనల్ అధికారి పెంచల కిషోర్, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో నలుగురు పోలీసులు మృతి

పోలీసులు మృతి చెందారు. పలువురు గాయపడ్డారు. భైరిసారంగపురంలో ఓ జవాను మృతదేహం అప్పగించి ఏఆర్ కానిస్టేబుళ్లు బొలెరో వాహనంలో వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. రహదారిని క్రాస్ చేస్తుండగా వీరి వాహనాన్ని లారీ ఢీకొంది. ఈ ఘటనలో నలుగురు కానిస్టేబుళ్లు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో పోలీసుల వాహనం నుజ్జునుజ్జయింది. సమాచారం తెలుసుకున్న ఉన్నతాధికారులు ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

**మృతుల వివరాలు..**

ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారిలో ఏఆర్ ఎస్సై కె.కృష్ణుడు, వై. బాబూరావు (HC), పి. ఆంటోనీ (HC), పి. జనార్ధనరావు (డ్రైవర్) ఉన్నట్టు గుర్తించారు.

**బైర సారంగిపురం గ్రామానికి చెందిన ఆర్మీ జవాను అంత్యక్రియలకు ఎస్కార్ట్ గా వెళ్లి వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఈసంఘటన తెలిసిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలపై ఆరాతీసి సంబంధిత అధికారులతో మాట్లాడిన మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు.**

## ముఖ్యమంత్రి హక్కుగా అందిస్తున్న సాధికారతను మహిళలు అందిపుచ్చు కోవాలి

నెట్వర్క్ ను పటిష్టం చేయుటకు మహిళా కమిషన్ ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 26 నెలల్లో దాదాపు రూ.లక్ష కోట్లను మహిళలకు వివిధ పథకాల ద్వారా బ్యాంకు ఖాతాల్లోకి నగదు జమ చేసారని గుర్తు చేశారు. బాలికల నుండి వృద్దురాలి వరకు స్వీయ రక్షణ, సాధికారత పొందుటకు ప్రభుత్వం చేయూత ఇస్తుందని తెలిపారు. మహిళలకు అన్నిట్లో సగభాగం హక్కుగా ఇస్తున్నామని సీఎం పేర్కొన్నారని మహిళా సాధికారతకు ఏపీ ప్రభుత్వం విప్లవాత్మక అడుగులు వేస్తుందని పేర్కొన్నారు. నామినేటెడ్ పదవుల్లో 50 శాతంతో పాటు రాజకీయ రంగం లో మహిళల భాగస్వామ్యం సగానికి పెంచుతున్నారని వెల్లడించారు- దురదృష్టవశాత్తు జరుగుతున్న కొన్ని అఘాయిత్య సంఘటనలను రాజకీయం చేయటం తగదని హితవు పలికారు. గతంలో ఒక ముఖ్యమంత్రి యాసిడ్ బాధితురాలు అనురాధ కు చికిత్స కు నష్ట పరిహారం ఇవ్వటానికి నిరాకరిస్తే హై కోర్ట్, సుప్రీం కోర్ట్ చివాట్లు పెట్టిన విషయాన్ని ఈ సందర్భంగా వాసిరెడ్డి పద్మ గుర్తు చేశారు.అలాంటి వారు మహిళల కోసం అంటూ ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. -వాసిరెడ్డి పద్మ తో మహిళా కమిషన్ మెంబెర్ జయలక్ష్మి, డైరక్టర్ సూయజ్, ICDS పీడీ సీతామహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



విశాఖ పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ ని మర్యాదపూర్వకంగా కలిసిన వైఎస్ఆర్ సీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణి కుమారి దిశా యాప్,మహిళ సాధికారక అంశాలపై చర్చించారు. మహిళకు దిశా యాప్ పై అవగాహన కల్పించాలని వాసిరెడ్డి పద్మ, పేడాడ రమణి కుమారి ని ఆదేశించారని రమణి కుమారి పేర్కొన్నారు.



**సీతమ్మధార జీవీఎంసి 14వ వార్డు పరిధిబాలయ్యశాస్త్రి లేఔట్లో డాక్టర్ సుధాకర్ పట్నాయక్ 4డీస్ డెంటల్ క్లినిక్ హాస్పిటల్ ను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేశారు. ఈ డెంటల్ క్లినిక్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ ప్రారంభించారు. విశిష్ట అథితులుగా విశాఖపట్నం కాకినాడ పెట్రొలియం కెమికల్ & పెట్రోకెమికల్ ఇన్వెస్టుమెంట్ రీజియన్ చైర్ పర్సన్ చొక్కాకుల లక్ష్మి వెంకటరావు, రాష్ట్ర శిష్టికరణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్పర్సన్ అనూష పట్నాయక్, నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.**

## వైసీపీ యువజన, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో
# ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి



భీమునిపట్నం : తెల్లోడి తూటాకీ రొమ్ము విరిచిన వీరుడు ఆంధ్ర ప్రదేశ్ మొదటి ముఖ్య మంత్రి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా. సోమవారం వైసీపీ యువజన, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భీమిలి పట్టణ యువజన విభాగం అధ్యక్షులు బింగి హరికిరణ్ రెడ్డి, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి రాంభుక్త ప్రభాకర్ నాయుడు, కొయ్య రామకృష్ణ, ఎం.శంకర్, కె.సంతోష్,సరగడ అప్పలసూరి రెడ్డి, రాజశేఖర్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆవసోమవారం పాఠశాలలో
# జగనన్న విద్యాకానుక కిట్‌లు పంపిణీ




అచ్యుతాపురం : విద్యార్థుల భవిష్యత్ కోసం సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దుతున్నారని సర్పంచ్ కోలా నాగమణి అప్పలరాజు అన్నారు. సోమవారం మండలంలో ఆవ సోమవారం పాఠశాలలో విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్ లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నాడు నేడు కార్యక్రమంలో ఆవసోమవారం పాఠశాలను రెండవ విడతలో ఎంపిక చేయడం సంతోషంగా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ అభ్యర్థి ఈత బాబురావు, స్కూలు కమిటి చైర్మన్ ఈత లక్ష్మి, ప్రధానోపాధ్యాయులు సబ్బారపు నూకరాజు, ఉపాధ్యాయిని వరిగొండ వరలక్ష్మి, తల్లి దండ్రులు తదితరులు ఉన్నారు.

# శాంతి, సోదర భావాలను పెంపొందించాలి



వీసీ ప్రసాద రెడ్డికి రాఖీ కడుతున్న బ్రహ్మకుమారీలు

ఆంధ్రాయూనివర్శిటీ : శాంతి, సోదర భావాలను పెంపొందించాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం బ్రహ్మకుమారీస్ సంస్థ ప్రతినిధులు రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్‌లకు రాఖీలు కట్టారు.

# సాంకేతిక వికాస దిశగా భారత్



విశాఖపట్నం : భారత ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలోని భారతదేశం అన్ని రంగాల్లో సాంకేతిక వికాస దిశగా పయనిస్తోందని ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్, జాతీయ కో-ఆర్డినేటర్ డా.బుద్ధ చంద్రశేఖర్ పేర్కొన్నారు.భారతదేశంలో స్థానిక మాతృభాషల్లో విద్యా వికాసానికి ఆర్టిఫిషియల్ ఇంటలెక్చువల్ లాంగ్వేజ్ ట్రాన్స లేషన్ టూల్ రూపొందించిన సందర్భంగా పూలేసేన ఆదివారం విజే ఎఫ్ ప్రెస్ క్లబ్ లో అభి.నందన సభ ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా డా.చంద్రశేఖర్ మాట్లాడుతూ,భారత నూతన విద్యా విధానం కింద భారత దేశ విద్యా వ్యవస్థ లో ఆర్టిఫిషియల్ లాంగ్వేజ్ టూల్ యువత తలరాతను మారుస్తుందని పేర్కొన్నారు. సభాధ్యక్షుడు, పూలేసేన వ్యవస్థాపక అధ్యక్షుడు కదిరి రాము మాట్లాడుతూ, లాంగ్వేజ్ ట్రాన్సలేటర్ టూల్ పేద, బడుగు బలహీన వర్గాల బ్రతుకుల్లో వెలుగులు నింపుతుందని, ఉన్నత సాంకేతిక విద్యా విధానంలోవినూత్న మార్పులకు దారితీస్తుందని అన్నారు. దేశం గర్వించే స్థాయిలో ఉత్తరాంధ్ర వాసి డాక్టర్ చంద్రశేఖర్ మేధస్సు అందరికీ గర్వకారణమన్నారు.

ఈ కార్యక్రమంలో పూలేసేన చీఫ్ ప్యాట్రన్స్ బైపా అరుణ్ కుమార్, ప్రొఫెసర్ ఎస్ సూరప్ప, కార్యదర్శులు పైలా శ్రీనివాసరావు, డాక్టర్ తిగురుపల్లి బోసుబాబు, వాడమొదల రామ చంద్ర రావు, హ్యూమన్ రైట్స్ సెల్ ప్రతినిధులు కుప్పిలి రామకృష్ణ,మీసాల రవీంద్ర, కొనతాల శ్రీనివాస రావు రహీ మున్నీషా బేగం, చిట్టురి శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## బీజేవైఎం జాతీయ కార్యవర్గ సభ్యునిగా
# ఉప్పిలి వంశీ యాదవ్





విశాఖపట్నం : బీజేవైఎం జాతీయ కార్యవర్గ సభ్యునిగా ఉప్పిలి వంశీ యాదవ్ ను నియమిస్తూ బీజేవైఎం జాతీయ అధ్యక్షులు తేజస్వి సూర్య ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా వంశీ యాదవ్ మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసే వారికీ ఎప్పుడూ తగిన గుర్తింపు లభిస్తుందని, తాను ఎల్లప్పుడూ పార్టీ ఎదుగుదలకు కృషి చేస్తానని తెలుపుతూ, తనను జాతీయ కార్యవర్గ సభ్యునిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి బీజేవైఎం జాతీయ కార్యవర్గ సభ్యునిగా నియమితులైన వంశీ యాదవ్ కు అభినందనలు తెలియజేశారు.

## జివియంసి అధికారులు
# న్యాయం చేయాలి



విశాఖపట్నం : జివియంసి అధికారుల చుట్టూ పలుమార్లు కాళ్లరిగేలా న్యాయం జరగడం లేదని చిల్లవెంకట్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు జీవీఎంసీ తరపున న్యాయం జరగాలని కోరారు. సోమవారం ఉదయం డాబాగార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్ క్లబ్ ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జీవీఎంసీ 55 వ వార్డు, రెడ్డి తాటి చెట్ల పాలెం డోన్ నెంబర్ 44-8 -19 , 44-8- 20 ఇల్లు ఉమ్మడి ఆస్తిలో జీవీఎంసీ అనుమతి లేకుండా అక్రమంగా భవనాన్ని కట్టుకున్నారని తెలియజేశారు. అయితే ఇదే విషయమై జీవీఎంసీ జోన్ - 5 కమిషనర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని. అదేవిధంగా స్పందన లో ఫిర్యాదు చేశామని దీనికి స్పందించిన పట్టణ ప్రణాళిక అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదనితెలిపారు. సాక్షాత్తు జివిఎంసి కమిషనర్ సైతం ఈ విషయమై ఫిర్యాదు చేశానని అయినప్పటికీ న్యాయం జరగలేదన్నారు. ఇదే విషయమ ఆక్రమణదారులు కోర్టులో కేసు వేసిన దానిని కోర్టు కొట్టివేసి తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని, కోర్టు సైతం తక్షణమే అక్రమ నిర్మాణాలు తొలగించాలని తీర్పు ఇచ్చిందన్నారు. సమస్య పరిష్కారానికి సంబంధిత జీవీఎంసీ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో బొచ్చు కొండమ్మ పాల్గొన్నారు. స్పందన నెంబరు 544859 సమస్యపై తక్షణమే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు.

### 33వవార్డ్ లో సీజనల్ వ్యాధులు పై అవగాహన కార్యక్రమం

విశాఖపట్నం : జివియంసి 33వార్డ్ లో బంగారం మెట్ట పరిధిలో వార్డ్ సెక్రటరీ లు ఆశ వర్కర్ లు సీజనల్ వ్యాధులు ఐన డెంగ్యూ, మలేరియా పట్ల అప్రమత్తం గా ఉండాలని కుండీలు డ్రమ్ లలో మురుగు నీటిని నిల్వ ఉంచకుండా దోమల వృద్ధి నివారణకు కృషి చేయా లని, వర్షాకాలం లో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా అవగాహన కార్యక్రమం చేపట్టారు. కరోనా నివారణకు ప్రజలు అత్యంత ప్రాధాన్యత కల్గి ఉండాలని ప్రతీ ఒక్కరు వాక్సిన్ పట్ల అవగాహన కల్గి కరోనా నుండి రక్షణ పొందాలని తెలియచేసారు. ఈ కార్యక్రమం లో శానిటేషన్ సెక్రటరీ లు సుడివరపు రాజు,షాబినా, దివ్య, సెక్రటరీ లు పి వి కిరణ్ కుమార్, యూ. రమేష్ పవన్, విమెన్ ప్రొటెక్షన్ సెక్రటరీ అమృత దీప్తి, జగదీశ్, ఆశ వర్కర్ లు జ్యోతి, పార్వతి, వాలంటీర్ పుష్పరాణి, లావణ్య పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో
# యువకుడి మృతి




భీమునిపట్నం : భీమిలి విశాఖపట్నం బీచ్ రోడ్డులో మంగమారి పేట దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో మేరుగు అప్పలరాజు అనే యువకుడు మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం తెల్లవారుజామున సుమారు మూడు గంటల ప్రాంతంలో ఒక వివాహ వేడుకలో పాల్గొన్న అనంతరం తిమ్మాపురం గ్రే హౌండ్స్ దగ్గర యూ టర్న్ తీసుకుంటుండగా ఏపీ39 ఎఫ్ ఎల్ 6059 నెంబర్ గల ఆక్టివా బండి స్కిడ్ అయి యువకుడి తలకు తీవ్రగాయమైంది. సుమారు ఉదయం ఆరు గంటల సమయంలో వేరే వ్యక్తి చూసి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన వచ్చి చూసేసరికి మేరుగు అప్పలరాజు మృతి చెంది వున్నాడు. మృతుడి సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని భీమునిపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ జీ.వి.రమణ తెలిపారు.

# ఏబీవీపీ జిల్లా కన్వీనర్ గా
## పాత్రుని రవికిరణ్ పాత్రుడు

ఏబీవీపీ ఉత్తరాంధ్ర గిరిజన విద్యార్థుల ప్రాముఖ్ గా ఉప్పర అశోక్ కుమార్





పాడేరు : ఈనెల 21, 22 వ తేదీల్లో విజయవాడ నూతకిలో జరిగిన ఏబీవీపీ ఆంధ్రప్రదేశ్ ప్రాంత అభ్యసవర్గ లో నూతన జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించారు. ఇందులో భాగంగా పాడేరు జిల్లా(సంఘ పరంగా)నూతన జిల్లా కన్వీనర్ గా పాడేరు ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి చెందిన పాతుని రవికిరణ్ పాత్రుడు ఎన్నిక య్యారు.అలాగే ఉత్తరాంధ్ర గిరిజన విద్యార్థుల ప్రాముఖ్ గా మరియు జిల్లా సంఘటన కార్య దర్శిగా ఉప్పర అశోక్ కుమార్ ఎన్నికయ్యారు ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ విద్యారంగంలో ఉన్న సమస్యలపైన ఎల్లపుడు విద్యార్థులకు అండగా ఉంటూ విద్యార్థుల సమస్యలపైన ప్రభుత్వం దృష్టికి తీసికెళ్లి విద్య రంగ సమస్యలు పరిష్కరించే విదంగా పనిచేస్తా మన్నారు అలాగే ఈ బాధ్యతలు అప్పగించిన ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు అలాగే వీరికి ఏబీవీపీ జిల్లా ప్రాముఖ్ ఎం. ఎం. ల్. పాత్రుడు, రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు అంగనైని ఆనంద్, పాడేరు నగర అధ్యక్షుడు సంజీవరావు, కూడా నవీన్, పలువురు అభినందించారు.

# టంగుటూరి ప్రకాశం పంతులు జన్మదిన వేడుకలు



సబ్బవరం : స్థానిక శాఖా గ్రంథాలయంలో సోమవారం టంగుటూరి ప్రకాశం పంతులు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి గ్రంథాలయంలో ఆయన చిత్రపటానికి ముందుగా ఎంపీపీ స్కూల్ హెచ్ఎం డిఎన్‌బి. కుమారి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు స్వాతంత్ర సమర యోధుడని,ఆంధ్ర రాష్ట్రాన్ని మొట్టమొదటి ముఖ్యమంత్రి అన్నారు ఆయన నిరుపేద కుటుంబంలో పుట్టి చదువుకున్న వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఆర్.నాగేశ్వరి, విద్యార్థిని విద్యార్థులు, గ్రంథాలయ అధికారి, వి.రమణ, కె.గణేష్, ఎస్.వరుణ్ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# బలిఘట్టం లో ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం



విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీం ఆధ్వర్యంలో బలిఘట్టం గ్గ్రామము లో సచివాలయం నందు గ్రామస్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో హెచ్ఐవీ, యస్‌టిఐ, టీబి గురించి గ్రామ స్థాయిలో అందించవలిసిన సహాయ సహకారాలు గురించి, ప్రెగ్నెంట్ మథర్స్ హెచ్ ఐవి టస్టింగ్స్ గురించి డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ ఎస్. గోవిందరావు మాట్లాడటం జరిగింది మరియు హెల్త్ సూపర్వైజర్ కేవి రమణ మాట్లాడుతూ.... గ్రామం లోఎయిడ్స్ టెస్ట్ చేయించుకోవడం గురించి కోవిడ్ టీకా లు గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయం సెక్రటరీ, ఏయన్ యం కేయన్ రత్నం, అంగన్వాడీ టీచర్స్,ఆశా వర్కర్స్, వాలంటీర్స్, సచివాలయం స్టాఫ్,లింక్వర్కర్లు నూకాంబిక, నవ్య యూత్ మెంబెర్స్ పాల్గొన్నారు.

# పేదల భూములకు నష్టపరిహారం చెల్లించాలి




అచ్యుతాపురం : పేదలకు కేటాయించిన భూములకు నష్టపరిహారం చెల్లించకుండ వేరొకరుకు కేటాయించడం అన్యాయమని, వెంటనే నష్టపరిహారం చెల్లించాలని సీపీఎం జిల్లా కమిటి సభ్యులు రొంగలి రాము డిమాండ్ చేశారు. సోమవారము వెదురువాడ సచివాలయం వద్ద సీపీఎం మండల కమిటి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెదురువాడ పంచాయితీలో గల కొండపై సర్వే నెం 298 లో భూమికి నష్టపరిహారం చెల్లించాలని లేదంటే లబ్ధిదారులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కూండ్రపు సోమునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద సంస్థలో.. భారీగా సేవా కార్యక్రమాలు

- విద్యార్థులకు.. ఉపకార వేతనాలు..
- వృద్ధులకు.. నూతన వస్త్రాలు..
- మహిళలకు.. బియ్యం, గృహోపకరణాలు

విశాఖపట్నం : ప్రముఖ సంఘ సేవకులు, నిత్య అన్నదాతలు కంచర్ల రామ్ ప్రసాద్ దంపతుల షష్టిపూర్తి మహోత్సవం సందర్భంగా.. వివేకానంద సంస్థలో భారీగా సేవా కార్యక్రమాలు చేపట్టారు. నిరుపేద విద్యార్థు లకు.. ఉపకార వేతనాలు అందజేశారు. మహిళలకు గృహోపకరణాలు, బియ్యం అందజేశారు.. వృద్ధులకు వస్త్ర దానం చేశారు. మధ్యాహ్నం తొమ్మిది రకాల వంటకాలతో 300 మంది అన్నార్తులకు ఆహారం ప్యాకెట్లు పంపిణీ చేశారు. నిత్య అన్నదాతలు కంచర్ల రాంప్రసాద్ దంపతుల సహకారంతో..122 రోజుల్లో 36 వేల మంది అన్నార్తులకు భోజనం అందించడం జరిగిందని సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు తెలియజేశారు.

# విజయభాను సంపాదకీయం

## మత్తులో యువత చిత్తు

ఒకప్పుడు యువత మద్యపానం, ధూమపానం తదితర చెడు వ్యసనాలపాలై ఆరోగ్య, ఆర్థిక సమస్యలతో సతమతమయ్యేవారు. ఇప్పుడు యువతలో మాదక ద్రవ్యాల వినియోగం పెరుగుతోంది. దీనివల్ల వీరికి తాత్కాలిక ఆనందం కలుగుతున్నా...వాస్తవ పరిస్థితుల నుంచి తప్పించుకోడానికి ఉపయోగపడుతున్నా...అది ఇంటిని, ఒంటిని, కుటుంబాన్ని ధ్వంసం చేస్తుంది. నిజానికి ఇది ఒక వ్యసనం కింద మారనంత వరకూ ఇందులోంచి బైట పడడం అంత కష్టమేమీ కాదు. ఆఫ్ఘనిస్తాన్, మయన్మార్, కొలంబియా, మెక్సికో, పాకిస్తాన్‌తో పాటు ఇండియాను మాదక ద్రవ్య వాణిజ్య కూడలిగా అమెరికా ప్రభుత్వ నివేదిక ఒకటి గతంలో పేర్కొంది. అమెరికా డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీ, బ్రిటన్ జాతీయ నేర విభాగం, రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీస్, ఆస్ట్రేలియా మాదక ద్రవ్య నియంత్రణ విభాగాలు ఎక్కడికక్కడ ఉచ్చు బిగిస్తుండటం వల్ల దక్షిణ అమెరికా లోని మత్తు పదార్థాల తయారీ ముఠాలు భారత్ వైపు దృష్టి సారిస్తున్నట్లు విశ్లేషణలు స్పష్టం చేస్తున్నాయి. వాటి ఎజెండాను అమలు కానిస్తే దేశానికి అంతకు మించిన విపత్తు మరొకటి ఉండదు.

ఇటీవల మన సినీ పరిశ్రమకు కూడా మాదక ద్రవ్యాల వినియోగంతో సంబంధాలు వున్నాయనే వార్తలు వచ్చాయి. 2020 ప్రపంచ డ్రగ్ నివేదిక ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 269 మిలియన్ ప్రజలు 2018 నాటికి మాదక ద్రవ్యాలు వినియోగిస్తున్నట్లు తేలింది. 2009తో పోల్చుకుంటే ఇది 30 శాతం ఎక్కువ. హైదరాబాద్, ముంబై వంటి మహా నగరాలలో యువత డ్రగ్స్‌కి బానిసలు అవుతున్నారు. ఓటమిని తట్టుకోలేక, చదువులు బుర్రకు ఎక్కక, చెడు స్నేహాలు...వంటి అనేక కారణాల వల్ల వీరు మాదక ద్రవ్యాలకు అలవాటు పడి తమ విలువైన కాలాన్ని, ఆరోగ్యాన్ని, జీవితాన్ని కోల్పోతున్నారు. వీరు ప్రారంభంలో సరదాగా డ్రగ్స్ తీసుకొంటారు. లేదా ఎవరైనా వీరికి అలవాటు చేస్తారు. కొన్ని విద్యాలయాలు కూడా డ్రగ్స్ వినియోగ కేంద్రాలుగా మారుతున్నాయి. విదేశాల నుంచి కూడా మన దేశానికి డ్రగ్స్ అక్రమ రవాణా జరుగుతోంది. కొకైన్ వంటి నిషేధిత డ్రగ్స్ నుండి మరికొన్ని అనుమతి ఉన్న మందులను కూడా అవసరం లేకపోయినా వాడటం, లేదా పరిమితికి మించి వాడటం వల్ల తీవ్ర స్థాయిలో మానసిక సమస్యలు వస్తాయి. విచక్షణ కోల్పోతారు. మెదడు, నాడీ వ్యవస్థపై తీవ్ర చెడు ప్రభావం పడుతుంది. ఫలితంగా మాదక ద్రవ్యాలకు అలవాటు పడ్డవారు హింసాత్మక ప్రవృత్తిని పెంచుకుంటారు. కొన్నిసార్లు ఆత్మహత్యకు పాల్పడతారు.

మత్తు పదార్థాలను వినియోగించడం వల్ల వచ్చే నష్టాలను వివరించడానికి ఐక్యరాజ్యసమితి ప్రతి ఏటా అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తుంటుంది. పాఠశాల స్థాయిలో తప్పనిసరిగా పిల్లలపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పర్యవేక్షణ ఉండాలి. ప్రభుత్వాలు కూడా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి. విద్యాలయాల్లో యువతకు కౌన్సిలింగ్ ఇవ్వాలి. మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై గట్టి నిఘా ఏర్పాటు చేయాలి. తద్వారా కొంత వరకు ఈ సమస్యను అధిగమించవచ్చు.

## 4డీస్ డెంటల్ క్లినిక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న కె.కె రాజు



విశాఖపట్నం : విశాఖ ఉత్తర నియోజకవర్గం సీతమ్మధార, 14వార్డు బాలయ్యశాస్త్రి లేఔట్లో 4డీస్ డెంటల్ క్లినిక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ మరియు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు ఈ కార్యక్రమంలో 14వార్డు కార్పొరేటర్ కె.అనిల్ కుమార్ రాజు,ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు,43వార్డు పి.ఉషశ్రీ,మాజీ కార్పొరేటర్ బాక్సర్ రాజు, బి.యన్ రాజు,నూకరాజు తదితరులు పాల్గొన్నారు.



## అనతి కాలంలోనే దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం

### - 48వ వార్డ్ లో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు



తాటిచెట్ల పాలెం : భారతీయ జనతా పార్టీ సంస్థాగత నిర్మాణం విస్తారక్ యోజన లో భాగంగా 48 వ వార్డ్ కప్పరాడ ప్రాంతంలో ఆ వార్డ్ కార్పొరేటర్ జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే పి విష్ణు కుమార్ రాజు పర్యటించి పలు సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఇందిరా నగర్-4, ఏ ఎస్ ఆర్ నగర్ లో జరిగిన సమావేశాలలో విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ జివిఎంసి ఎన్నికలలో 48 వ డివిజన్ నుంచి గంకల కవిత అప్పారావుని గెలిపించిన ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ గతంలో విష్ణుకుమార్ రాజు ఏ విధంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహించారో అదేవిధంగా గంకల కవిత అప్పారావు కూడా నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల సమస్య లను అధికా రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అనేక దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించారని ఆయన బాటలోనే ప్రతి భారతీయ జనతా పార్టీ కార్యకర్త నడుచుకొని పార్టీ ని అభివృద్ధి చేసి రానున్న అన్ని ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగర వేసే విధంగా కృషి చేయాలని తన గెలుపుతో భారతీయ జనతా పార్టీ జీవీఎంసీ లో ప్రజల తరపున పోరాడే అవకాశం కల్పించిన ప్రజలకు కార్పొరేటర్ కవిత అప్పారావు కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో

గంకల అప్పారావు మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన గెలుపు, పార్టీ ఇచ్చిన బాధ్యతలు జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ గా విశాఖ పార్లమెంటు జిల్లా కోర్ కమిటీ సభ్యునిగా ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కల్పించిన విష్ణుకుమార్ రాజు కి 48వ డివిజన్ ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని "గుడ్ మార్నింగ్ గంకల" కార్యక్రమంలో భాగంగా రోజు వార్డుల్లో పర్యటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని ప్రజలకు ప్రభుత్వం తరపున చేయవలసిన సేవా కార్యక్రమాలు చేయడంలో వారికి లబ్ధి చేకూర్చడం లో వారి సమస్యలు పరిష్కరించడంలో నిరంతరం పోరాడతానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటు జిల్లా కార్యదర్శిలు శంకర్రావు, ధానేష్, సీనియర్ నాయకులు కృష్ణ, పోతురాజు పెద్ద ఎత్తున మహిళలు గ్రామ పెద్దలు మొదలగు వారు పాల్గొన్నారు.



## విశాఖ ఉత్తర నియోజకవర్గ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించిన కె.కె రాజు



సీతమ్మధార : విశాఖ ఉత్తర నియోజకవర్గంలో గల ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ మరియు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు సోమవారం గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నుండి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను కె కె రాజుకి స్వయంగా విన్నవించారు.

వారి వద్ద నుండి సంబంధిత వినతి పత్రాలు, దరఖాస్తులు తీసుకుని అధికా రులతో మాట్లాడి కొన్ని వెంటనే పరిష్కరించారు. మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## ఉత్తర నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించిన కె.కె రాజు




సీతమ్మధార : విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నెడ్ క్యాప్ చైర్మన్ మరియు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు ఆధ్వర్యంలో నియోజకవర్గం లో గల వార్డు కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు,వార్డు అధ్యక్షులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేవిధంగా చూడాలని అలాగే మీ ప్రాంతంలో ఉన్న అగ్రిగోల్డ్ బాధితులకు ప్రభుత్వం ఇస్తున్న అమౌంట్ ను అందే విధంగా చూసి తద్వారా మరింత పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు,వార్డు అధ్యక్షులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ జిల్లా ఐఎన్‌టియుసి ఆర్గనైజింగ్ సెక్రటరీగా యెజ్జల శ్రీనివాస్

ములగాడ : విశాఖ జిల్లా పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం జీవీఎంసీ 58 వ వార్డు కు చెందిన యెజ్జల శ్రీనివాస్ ( దుబాయ్ శ్రీను ) విశాఖ జిల్లా ఐఎన్టీయూసీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం ఆలిండియా ఐఎన్టియుసి కార్యదర్శి మంత్రి ఉత్తర్వులు అందజేశారు. యెజ్జల శ్రీనివాసరావు నియామకం పట్ల అభిమానులు స్నేహితులు పారిశ్రామిక ప్రాంత వైకాపా నేతలు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యెజ్జల శ్రీనివాసరావు( దుబాయ్ శ్రీను) మాట్లాడుతూ తనకు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించినందుకు ఆనందంగా ఉందన్నారు. పారిశ్రామిక ప్రాంతానికి చెందిన అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## కవి సమయం

### ప్రేమను ప్రేమతో బ్రతికించండి

గెలిచినప్పడు 'జ్ఞాపకాలు' మిగులుతాయి!
ఓడినప్పడు 'అనుభవాలు' మిగులుతాయి!
కాని, గెలుస్తామో, ఓడుతామో తెలియని,
'ప్రేమలో' పడితే కన్నీళ్ళే మిగులుతాయి!
తెలియని బంధం, తెలివిగా చుట్టుకుంటుంది!
అందాన్నిఆరాదించాలేగాని, అనుభవించడానికి చూడకూడదు!
ఆడదాని మనసు అరిటాకువంటిది!
'ప్రేమ' మనస్సులో ఒక్కసారే పుడుతుంది!
'ప్రేమ' ప్రేమను గెలిపిస్తుందంటారు!
నిస్వార్థమైన ప్రేమలు నిలువుటద్దాలకు సాక్ష్యాలు!
మగవాళ్ళ ప్రేమలో స్వార్థము ఉంటుంది!
ఆడదాని ప్రేమ స్వార్థరహితంగా ఉంటుంది!
అందుకే ప్రేమ సాగరములో మునిగే,
యువతీ యువకుల్లారా!
మిమ్మల్ని మీరు 'ప్రేమ' ముసుగుల్లో మునిగిపోకుండా,
'ప్రేమ'ను 'ప్రేమతో' బ్రతికించండి!

రచయిత : వేగి నూకరాజు

## పంచాంగం

| మాసం : శ్రావణ ; తిథి : విదియ సా.4.15; పూర్వాభాద్ర రా.9.01 ; వర్జ్యము లేదు | మంగళవారం 24 -08 -2021 |
|---|---|

**మేషం** : బ్యాంకు వ్యవహారాలు, ప్రయాణాల్లో మెలకువ వహించండి. ఎదుటి వారితో సంభాషించేటపుడు మెలకువ వహించండి. రాజకీయనాయకుల కదలికలపై విద్రోహులు కన్నేసిన విషయం గమనించండి. బ్యాంకు వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మీ కృషికి తగిన ప్రతిఫలం ఉంటుంది.

**వృషభం** : విద్యార్థులకు పోటీ పరీక్షల ఏకాగ్రత, సమయపాలన అవసరం. ఖాదీ, పట్టు, చేనేత, కలంకారీ వస్త్ర వ్యాపారులకు ఆటుపోట్లు తప్పవు. ఉపాధ్యాయులకు ఒత్తిడి, చికాకులు అధికమవుతాయి. స్త్రీలు ఇతరులతో మితంగా సంభాషించటం క్షేమ దాయకం. ఉద్యోగస్తులకు అధికారుల నుండి ఒత్తిడి, పనిభారం అధికమవుతాయి.

**మిథునం** : మీ సంతానం పరీక్షల పట్ల శ్రద్ధ వహిస్తారు. ఆడిటర్లకు ఒత్తిడి, కాంట్రాక్టర్లకు లాభదాయకం. ఏ విషయంలోను నిరుత్సాహం చెందక అంతా మంచి కేనని సర్దుకుపోవటం శ్రేయస్కరం. ఎల్.ఐ.సి పోస్టల్ ఏజెంట్లకు ఒత్తిడి, స్పెక్యులేషన్ రంగాల వారికి చికాకులు తప్పవు. బంధువుల మధ్య సయోధ్య నెలకొంటుంది.

**కర్కాటకం** : దంపతుల మధ్య సఖ్యత నెలకొంటుంది. ఉద్యోగస్తులు ఒత్తిళ్ళు, ప్రలో భాలకు పోకుండా ఏకాగ్రతతో పని చేయవలసి ఉంటుంది. స్త్రీలకు ముఖ్యుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. అయినవారితో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యో గులకు ఉపాధి పథకాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆలయాలను సందర్శిస్తారు.

**సింహం** : విద్యార్థులకు ఏకాగ్రత వల్ల అభివృద్ధి పొందగలుగుతారు. కొత్త సమస్యలు తలెత్తె అవకాశం ఉంది. మెళుకువ వహించండి. మీ మాటకు సంఘం లోనూ, కుటుంబములోనూ ఆమోదం లభిస్తుంది. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదని గమనించండి. డాక్టర్లు శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు.

**కన్య** : స్త్రీలతో సంభాషించునపుడు సంయమనం పాటించండి. విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచిది. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్లకు ఏకాగ్రత ముఖ్యం. గృహమునకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. స్టాక్ మార్కెట్ రంగాల వారి అంచనాలు తలకిందులవుతాయి. ప్రముఖులను కలుసుకుంటారు

**తుల** : కాంట్రాక్టర్లకు రావలసిన ధనం అందడంతో నిర్మాణ పనులు వేగవంతమవుతాయి. ఎదుటివారితో ఎలా మాట్లాడినా తప్పుగానే భావిస్తారు. విద్యార్థులకు చదువుతో పాటు ఇతత్రా ప్రోత్సాహకాలు లభిస్తాయి. ఇతరులకు వాహనం ఇచ్చేటపుడు లౌక్యం పాటించండి. దైవ, పుణ్య కార్యాక్రమాల పట్ల చురుకుగా పాల్గొంటారు.

**వృశ్చికం** : ఎదుటివారి విషయాలలో జోక్యం చేసుకోవటం వల్ల మాటపడక తప్పదు. స్త్రీలు గత కొంత కాలంగా అనుభవిస్తున్న సమస్యలు పరిష్కారం కాగలవు. పచారీ, ఫ్యాన్సీ, హోటల్, తినుబండారాలు, క్యాటరింగ్ పనివారలకు పురోభివృద్ధి. ఉద్యో గస్తులు ఒత్తిళ్ళకు లొంగకుండా స్థిరచిత్తంతో వ్యవహరించవలసి ఉంటుంది.

**ధనుస్సు** : ప్రేమికులకు పెద్దల నుండి వ్యతిరేకత, ఇతత్రా చికాకులు అధికమవుతాయి. కొంతమంది మీ నుండి ధనసహాయం ఆశించవచ్చు. వైద్యులకు చురుకు ధనం, ఆడిటర్లకు ఒత్తిడి, లాయర్లకు కలిసివచ్చే కాలం. ఉద్యోగ రీత్యా దూర ప్రయాణాలు చేస్తారు. గృహంలో మార్పులు, చేర్పులకై చేయు యత్నాలు ఫలిస్తాయి.

**మకరం** : ఉపాధ్యాయులకు ఒత్తిడి, అక్కౌంట్స్ రంగాల వారికి పనిభారం తప్పవు. స్త్రీలకు శ్రమాధిక్యత, మానసికాందోళనల వల్ల ఆరోగ్యము మందగిస్తుంది. చిన్నతరహా, కుటీర పరిశ్రమల వారికి ప్రోత్సాహకరం. చిరు వ్యాపారులకు చికాకులు తప్పవు. బంధువుల రాకపోకలు అధికమవుతాయి. ప్రముఖులను కలుసుకుంటారు.

**కుంభం** : స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధికమవుతాయి. ఉద్యోగస్తుల తొందరపాటు చర్యలు, నిర్లక్ష్యం వల్ల కొత్త సమస్యలెదుర్కోవలసి వస్తుంది. పత్రిక రంగాల్లో వారు, రచయితలు ఆశించే మర్పులకోసం కొంత కాలం వేచియుండక తప్పదు. విదేశీ యత్నాలు వాయిదాపడతాయి. వృత్తి వ్యాపారాలు అనుకూలించి ననూ కోపం అధికం వలన అందరితోను విరోధాలు కలుగును.

**మీనం** : వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండటం శ్రేయస్కరం. ఏ విషయంలోను ఇతరులపై ఆధారపడక స్వయంకృషినే నమ్ముకోవడం

## ఉత్తర్ ప్రదేశ్ మాజీ సీఎం కళ్యాణ్ సింగ్ మరణం బీజేపీకి తీరని లోటు



గాజువాక : జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి బొండా యల్లాజీరావు ఆద్వర్యంలో నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావు ముఖ్య అతిదిగా పాల్గొని ఇటీవలే అనారోగ్య కారణంగా మృతి చెందిన ఉత్తర్ ప్రదేశ్ మాజీ సి.యం, రాజస్థాన్ మాజీ గవర్నర్ కళ్యాణ్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఒక బి.సి నేత దేశంలో అతి పెద్ద రాష్ట్రం అయిన ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం కి బీజేపి మొదటి సి.యం అవడం ఒక్క బీజేపి పార్టీ లోనే సాధ్యమని, అదే విదంగా దేశానికి కూడ ఒక బి.సి నేత నరేంద్ర మోదీ ప్రధాని అయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.యం.ఎస్ రాష్ట్ర నాయకులు ఎం.వి.ఎస్ నాయుడు మహిళామోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రోహిణి కో-కన్వీనర్ గూటూరు శంకరరావు, వార్డు అధ్యక్షులు రమణరావు, బొండా శ్రీదేవి, అరుణ్ కుమార్, ములగపాక రామలక్ష్మి, సేనాపతి వెంకట లక్ష్మి, డాక్టర్ సంతోషి, అనూష తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన నూతన ఆస్తి పన్ను విధానాన్ని రద్దు చేయాలని వినతి పత్రం



భీమునిపట్నం : విశాఖ నగర పాలక సంస్థ పెంచిన నూతన ఆస్తి పన్ను విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ 1వ 2వ అవార్డు సచి వాలయాలకు భీమిలి మండల కమిటీ ఆధ్వ ర్యంలో వినతి పత్రం అంద జేశారు.పన్ను చెల్లింపు దారులు సంతకాలతో కూడిన అభ్యంతర పత్రాలను భీమిలి మునిసి పల్ కార్యాలయ అధికారు లకు అందజేశారు. అంతేకాకుండా సచివాలయాలు వద్ద సంబం ధిత పన్ను చెల్లింపుదారుల ఆధ్వర్యంలో అనేక రూపములో నిరసన కార్యక్రమాలు చేయడం జరిగినది కావున అధికారులు ప్రజలపై భారాలు వెయ్యకుండా ఇంటి ఆస్తి చెత్త పన్నులు వెయ్యకుండా తెచ్చిన జీవోను రద్దు చేయాలనే సిపిఎం పార్టీ మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఆర్ ఎస్ ఎన్ మూర్తి ఎస్ అప్పల నాయుడు ఎస్.శ్రీనివాస వర్మ, నాగరాజు, బాబాజీ పాల్గొన్నారు.

# ఆ గ్రామస్తులకు ఆధార్ కార్డులు ఇప్పించండి

- నేరేడుబంద సమస్య రెండు రోజుల్లో పరిష్కరించండి
- పాడేరు ఐటీడీఏ పిఒకు ఉప ముఖ్యమంత్రి పుష్ప శ్రీవాణి ఆదేశం



పాడేరు : విశాఖ జిల్లా జి.మాడుగుల- రావి కమతం మండలాల సరిహద్దులో ఉన్న నేరేడు బంద గ్రామస్తులను ఆధార్ కార్డులను ఇప్పించ డానికి వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి పాడేరు ఐటీడీఏ పిఓ ను ఆదేశించారు. నేరేడుబంద గ్రామంలో పాతికలోపు కుటుంబాలు ఉండగా మారుమూలన ఉండే ఈ గ్రామం ప్రభుత్వ రికార్డుల్లో నమోదు కాకపోవడం, ఆ గ్రామంలో జన్మించిన 18 మంది పిల్లలకు జనన ధ్రువీకరణ పత్రాలు లేకపోవడం, వారు ఆస్పత్రిలో కాకుండా ఇంటి వద్దనే జన్మించడం, ఆరోగ్య సిబ్బంది రికార్డుల్లో కూడా వీరి గురించి నమోదు కాకపోవడంతో వీరికి బర్త్ సర్టిఫికెట్లు కూడా ఇవ్వకపోవడంతో ఆ గ్రామానికి చెందిన వారికి ఆధార్ కార్డులు జారీ చేయడ మారిన విషయం విదితమే. గడుతూరు పంచాయతీ కేంద్రానికి, రావికమతం మండలం చీమలపాడు పంచాయతీ కేంద్రానికి వెళ్లి జనన ధ్రువీకరణ పత్రం కోసం దరఖాస్తు చేసుకుంటే నేరేడుబంద గ్రామం తమ జాబితాలో లేదని అక్కడి సిబ్బంది చెబుతున్నారని, తల్లిదండ్రులకు కూడా ఆధార్ కార్డులు లేని కారణంగా విద్యతోపాటు ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నామని వారు ఆవేదన చెందు తున్న విషయం ఉప ముఖ్యమంత్రి పుష్ప శ్రీవాణి దృష్టికి రావడంతో ఈ విషయంగా స్పందిం చారు. ఈ నేపథ్యంలో సోమవారం పాడేరు ఐటీడీఏ పిఓ రోణంకి గోపాలక్రిష్ణతో ఫోన్ లో మాట్లాడారు. ప్రభుత్వ పథకాలన్నిం టికీ ఆధార్ తో లంకె ఉండటంతో ఆధార్ లేని కారణంగా నేరేడుబంద గ్రామానికి ఏ పథకం కూడా వర్తించని పరిస్థితి ఏర్పడటం, ఆ గ్రామంలో ఉన్న 18 మంది పిల్లల భవిష్యత్తు అగమ్యగోచరం కావడాన్ని సీరియస్ గా తీసుకోవాలని కోరారు. పాతిక కుటుంబాలు ఉన్న గిరిజన గ్రామం ఏ పంచాయితీ పరిధిలోనూ గుర్తించకపోవడం సబబు కాదన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి ఆ గ్రామం ఏ మండలం పరిధిలోకి వస్తుందనే విషయాన్ని నిర్ధారించడంతో పాటుగా ఆ గ్రామస్తులకు, అక్కడున్న పిల్లలకు తక్షణమే ఆధార్ కార్డులు ఇప్పించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ విష యంగా రెండు రోజుల్లో చర్యలు తీసుకోవాలని, నేరేడుబంద గ్రామంలో ఉన్న వారికి ప్రభుత్వ పథకాలలో లబ్దిదారులుగా చేర్చాలని పుష్ప శ్రీవాణి ఆదేశించారు.

# ప్రస్తుత విద్యావిధానంకి అనుగుణంగా సాంకేతికతను సమయపాలన పాటించాలి



భీమునిపట్నం : స్థానిక 18వ వార్డ్ మునిసిపల్ హై స్కూల్ లో జీవీఎంసీ ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు పాఠశాల సముదాయ కార్యక్రమానికి హాజరై వృత్యంతర శిక్షణ కు సంబంధించి వివిధ అంశాల పై చర్చించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్. సింహాచలం ఆధ్వర్యంలో మండల విద్యాశాఖాధికారిణి కూర్మన అమృత బాలామణి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల సమన్వయ కర్త సంగం దొరబాబు మాట్లాడుతూ ప్రస్తుత విద్యా విధానంకి అనుగుణంగా సాంకేతికతను జోడించాలని సమయపాలన పాటించాలని తెలియజేశారు. తెలుగు, ఆంగ్లం, పరిసరాల విజ్ఞానం, గణితం పై శిక్షణ ఇచ్చారు. నూతనంగా మారిన పాఠ్య పుస్తకాల పై శిక్షణ తీసుకొని విద్యార్థులకు చక్కని బోధన అందించాలని డైట్ లెక్చరర్ జీజీఎస్. నాగేశ్వరరావు అన్నారు. కరోనా నిబంధనలు పాటిస్తూ విద్యార్థులకు చక్కని బోధనతో పాటు అన్ని కార్య క్రమాలు నిర్వహించాలని మునిపల్ హై స్కూల్ హెచ్ ఎం సింహాచలం అన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ లు రెడ్డిపల్లి అప్పలరాజు, అమరనాథ్, మానాపురపు రమాదేవి, లీలామణి లు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీ సహకారముతో కుట్టుమిషన్లు పంపిణీ






పరవాడ : ఎన్టీపీసీ సింహాద్రి తన సియస్అర్ సిడి కార్యక్రమాల కింద వెన్నెలపాలెం గ్రామంలో యస్ హెచ్ జి సమూహాలలో 40 మంది మహిళలకు 45 రోజుల టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టింది అని పిఅర్వో మల్లయ్య తెలిపారు.. సంతోష్ మదన్ (ప్రెసిడెంట్, దక్షిణ దీపాంజలి మహిళా సమితి), సీమా కౌశిక్ (ప్రెసిడెంట్, దీపికా లేడీస్ క్లబ్, ఎన్టీపిసి- సింహాద్రి), అనితా అరోరా మరియు దీపికా లేడీస్ క్లబ్ యొక్క ఇతర సభ్యులు 23.08.2021 న టైలరింగ్ ట్రైనింగ్ యొక్క సియస్ అర్ చొరవ ముగింపు వేడుకలకు హాజరయ్యారు. 10 మంది అత్యుత్తమ ప్రదర్శన కారులకు టైలరింగ్ నైపుణ్యాలను కొనసాగించడానికి కుట్టు మిషన్లను ప్రదానం చేశారు. ప్రశంసలు మరియు గుర్తింపు యొక్క చిహ్నంగా, రాబోయే సంవత్సరాల్లో వారికి ఉపయోగ పడే పాల్గొనే వారందరికీ సర్టిఫికెట్లు కూడా ఇవ్వబడ్డాయి.ఇంకా, దీపంజలి నగర్ టౌన్‌షిప్‌లో శిక్షణ పొందిన మహిళలు మరియు వృత్తి కేంద్రం కోసం దీపాంజలి నగర్ టౌన్‌షిప్‌లోని వ్యాపార అవకాశాల తలుపులు తెరవబడుతాయని దీపికా లేడీస్ క్లబ్ అధ్యక్షుడు ప్రకటించారు. ఈ శిక్షణ 40 మంది మహిళలకు ప్రయోజనం చేకూ ర్చింది మరియు వారి ఆదాయ స్థాయిలను పెంచడానికి వారిని సన్నద్ధం చేస్తుంది. ఫార్వర్డ్ లింకేజీల ముసుగులో, ప్రాథమిక పాఠశాల పిల్లలకు యూనిఫామ్ లతో పాటు మాస్కల ఉత్పత్తిని కూడా అన్వేషించారు.

ఈ కార్యక్రమాన్ని సియస్ అర్ బృంద సభ్యులు కె. ప్రకాష్ రావు,డివై నిర్వ హించారు. మేనేజర్ (హెచ్అర్), సిహెచ్ రంగారావు, సహాయ మేనేజర్ (సియస్అర్) చారు పాఠక్, ఎగ్జిక్యూటివ్ (సియస్అర్) వెన్నెలపాలెం పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# చిలకలగెడ్డ పంచాయతీలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసిన డాక్టర్ సంధ్య



అనంతగిరి : అనంతగిరి మండలం, చిలకల గెడ్డ పంచాయతీ,దాసరి తోట గ్రామంలో మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంధ్య మాట్లాడుతూ బిపి బి19 షుగర్ మలేరియా టెస్ట్ చేసి మాత్రలు ఇవ్వడం జరిగింది. ఓపి బి45 అలాగే మలేరియా జ్వరాలు రాకుండా ఉండాలంటే తగు సూచనలు పాటించాలి.

పరిసరాల పరిశుభ్రత నీటి నిల్వ ఉండ కుండా చూసుకోవాలి పలు సూచనలు ఇవ్వడం జరిగింది. డెంగ్యూ రాకుండా ఉండటానికి విశాఖపట్నం డిస్టిక్ మలేరియా ఆఫీసర్ మనీ అలాగే సబ్ యూనిట్ ఆఫీసర్ అప్పల స్వామి ఇంటింటికిస్ప్రేయింగ్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మలేరియా సూపర్వైజర్ రాంచందర్ రామస్వామి దాలన్నా దొర హెచ్ ఎస్ ధనలక్ష్మి హెచ్ వి అప్పలకొండ ఏఎన్ఎం సూరీడమ్మా ఏఎన్ఎం మహిళా పోలీస్ శ్రీదేవి ఆశా వర్కర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వెంకన్నపాలెం లో ఉచితంగా గోవుల పంపిణీ

- ప్రతి ఒక్కరూ గో సంరక్షణ బాధ్యత - స్వచ్ఛందంగా చేపట్టాలి
- వెంకన్నపాలెం అన్నపూర్ణ ఆశ్రమం నిర్వాహకులు - రేజేటీ నరసింహాచార్యులు



సంరక్షకులకు గోవులను పంపిణీ చేస్తున్న అన్నపూర్ణ ఆశ్రమం నిర్వాహకులు నరసింహాచార్యులు, సర్పంచ్ ఈశ్వరరావు తదితరులు

చోడవరం : ప్రపంచానికి భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలు ఆదర్శమని, వందల సంవత్సరాలకు పూర్వమే సుసంపన్న దేశంగా, పాడిపంటలతో అన్నపూర్ణగా వెలుగొందడానికి దేశీయ గోవులు మూల కారణమని, వాటిని అభివృద్ధి చేసి, పూర్వ వైభవం తీసుకురావాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వెంకన్నపాలెం, కాశీ విశ్వేశ్వర ఆలయ, అన్నపూర్ణ ఆశ్రమం నిర్వాహకులు రేజెటి నరసింహాచార్యులు( చారి) అన్నారు. ఆశ్రమం ద్వారా 3 దేశీయ గోవుల సంరక్షణ బాధ్యతలను నంబరు రమణ( వెంకన్నపాలెం), దాడి శ్రీనివాసరావు( అంబేరూపురం), దాడి సత్యనారాయణ (గజపతినగరం) గ్రామాలకు చెందిన వారికి బాధ్యతలను ఆదివారం శ్రావణ పౌర్ణమి సందర్భంగా అప్పగించారు.ఈ సందర్భంగా నరసింహచార్యులు మాట్లాడుతూ భూ పరిరక్షణ కు, ఆరోగ్యకరమైన ఆహార పంటల సాగుకు దేసియా గోవు ఎరువు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ దేశీయ గోవు సంరక్షణ బాధ్యతలు తీసుకోవడం ద్వారా పూర్వవైభవాన్ని తీసుకు రావడంతో పాటు, మెరుగైన సమాజాభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్నపాలెం సర్పంచ్ ఈశ్వరరావు, మాజీ సర్పంచ్ సోమ నాయుడు, బోర రమణ, ఆశ్రమ అధ్యక్షులు దేవరపల్లి చంటి, ముచ్చుపల్లి వెంకటరమణ, కూర్మ దాసు మాలి బాబు, విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, ఆర్ఆర్ సేవ సంఘం అధ్యక్షులు కుప్పిలి అప్పలస్వామి, ఎం. శ్రీనివాసరావు, రాపేటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పేద వధువులకు తాళిబొట్లు, చీర, పసుపు కుంకుమలు అందచేసే భాగ్యాన్ని కలగచేసినందుకు కందులకు ధన్యవాదాలు తెలుపుతున్నాను

## జివియంసి మేయర్ గోలగాని హరి వెంకట కుమారి



విశాఖపట్నం : పవిత్ర శ్రావణమాసంలో తన చేతుల మీదుగా పేద వధువు లకు తాళిబొట్లు. చీర, పసుపు కుంకుమలు అందచేసే భాగ్యాన్ని కలగచేసినందుకు కందులకు ధన్యవాదాలు తెలుపు తున్నానని జీవీఎంసీ మేయర్ గోలగాని హరి వెంకట కుమారి అన్నారు. సోమవారం కే ఎన్ ఆర్ చారిట బుల్ ట్రస్ట్ చైర్మన్,జీవీఎంసీ 32 వ కార్పొరేటర్ కందుల నాగరాజు కార్యాలయంలో పేద వధువుకు మేయర్ చేతుల మీదుగా తాళిబొట్లు. చీర, పసుపు కుంకుమలు అందచేసి ఆశీర్వదిం చారు.ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధిగా మేయర్ గోలగాని హాజరై కందుల నాగరాజు చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎంతోమంది పేద వధువుకు తాళిబొట్లు ఇవ్వడం చాల గొప్పవిషయమన్నారు. కందుల నాగరాజు మాట్లాడుతూ పేదవారి సంక్షేమమే పరమావిధిగా స్థాపించిన ట్రస్టు కేఎన్ఆర్ ట్రస్ట్ అని తెలిపారు.ట్రస్ట్ ద్వారా ఇప్పటివరకూ చేసిన సేవా కార్యక్రమాలను మేయర్ కు వివరించారు. వార్డు ప్రజలు తనను కుటుంబ సభ్యునిలా చూసుకుంటారని వారికి అండగా నిలబడి సేవలందించడం తన కర్తవ్యంగా భావిస్తానని తెలిపారు. సహాయం అందుకున్న నందిబొమ్మ వీధికి చెందిన యాళ్ల. గాయత్రి నీలిమ, నేరెళ్లకోనేరు వీధికి చెందిన జొన్నాడ. నందిని, డీబీకే రైల్వే క్వార్టర్స్ కు చెందిన కింజరాపు. రూపదేవి, పూతివారిమాణ్యం వీధి కి చెందిన మధుపడా. వరలక్ష్మి, లు భక్తిపరాయణుడు, సేవాతత్పరుడుడైన నాగరాజు చేస్తున్న సహాయాన్ని జీవితాంతం మరిచిపోలేమని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోని ఎంబిసి సంచార జాతులకు

# ప్రభుత్వం తగిన గుర్తింపునిచ్చి ఆదుకోవాలి

బీసీ సేన యువజన రాష్ట్ర అధ్యక్షులు అనచంద్ర ప్రసాద్



విశాఖపట్నం : రాష్ట్రంలోని ఎంబిసి సంచార జాతులకు ప్రభుత్వం తగిన గుర్తింపునిచ్చి ఆదుకోవాలని బీసీ సేన యువజన రాష్ట్ర అధ్యక్షులు అనచంద్ర ప్రసాద్ కోరారు. విశాఖపట్నం మద్దిలపాలెం ఆఫీస్ లో ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభా రవిబాబును మర్యాదపూర్వకంగా కలిసి ఎంబిసి సంచార జాతుల వారి యొక్క జీవన స్థితి, వారి యొక్క సమస్యలపై వినతిపత్రమిచ్చారు. ఎంబిసి సంచార జాతుల డిమాండ్ లను రవిబాబు దృష్టికి తీసుకుకివచ్చి ప్రభుత్వానికి, ముఖ్య మంత్రి కి తెలియజేసి సంచార జాతుల వారికి న్యాయం చేయాలని విన్నవించారు. సానుకూలంగా స్పందించిన రవిబాబు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పితాని ప్రసాద్, బీసీ యువజన కార్యదర్శి వెంకటనాయుడు తదితర బీసీ నాయకులు సంచార జాతుల ప్రతినిధులు ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభా రవిబాబును కలిసిన వారిలో ఉన్నారు.

# సంక్షేమ పథకాలు అందించడమే ప్రధాన లక్ష్యం



సమావేశమైన వాలంటీర్లు

కొయ్యూరు : ఆంధ్రప్రదేశ్ గ్రామ అండ్ వార్డ్ వాలంటీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశాఖపట్నం జిల్లా కొయ్యూరు మండలంలో గల గ్రామ సచివాలయంలో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కొమ్ము సురేష్ బాబు, కొయ్యూరు మండల అధ్యక్షుడు మాదల శ్రీను, సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ గ్రామ సచివాలయంలో వాలంటీర్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గిరిజన ప్రాంతంలో నెలకొన్న వాలంటీర్ల సమస్యలపై త్వరలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతామని ఈ సందర్భంగా తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు కులమత వర్గ ప్రాంత బేధాలు లేకుండా అందించడమే వాలం టీర్ల కర్తవ్యమని ఈ సందర్భంగా తెలియజేశారు. జగనన్న ఏర్పాటుచేసిన వాలంటీర్ వ్యవస్థ రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గిరిజన ప్రాంత వాలంటీర్ల అందరూ జగనన్నకు రుణపడి ఉంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్మెలి రమేష్, మండల కార్యదర్శి పీట సుధీర్, సభ్యులు మేడ వెంకటరమణ, భూలక్ష్మి, జోరంగి వెంకటేష్, అరుణ్, శిరీష,ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన మాట ను నెరవేర్చిన వైయస్ జగన్

## పెందుర్తి నియోజకవర్గ అగ్రిగోల్డ్ బాధితుల బాసట కమిటీ కన్వీనర్ పైల హరీష్



పరవాడ : ఇచ్చిన మాటకు కట్టుబడి అగ్రిగోల్డ బాధితులను వై.యస్ జగన్ ఆదుకుంటున్నారు అని పెందుర్తి అగ్రిగోల్డ్ బాదితుల బాసట కమిటి కన్వీనర్ పైల హరేష్ తెలిపారు.20 వేల లోపు అగ్రిగోల్డ్ బాధితుల బ్యాంకు ఖాతాల్లో నేడుడబ్బులు జమ చేస్తారు అని ,అగ్రిగోల్డ బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది అన్నారు.మోసానికి కేరాఫ్ బాబు నమ్మకానికి కేరాఫ్ గా వై.యస్ జగన్మోహన్ రెడ్డి నిలుస్తారు అన్నారు.అగ్రిగోల్డ బాధితులకు ఈ నేడు 20000 లోపు డిపాజిట్ దారులకు వారి యొక్క బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్న ఆంధ్రప్రదేశ్ముఖ్యమంత్రి శ్రీ వై.యస్ జగన్మోహన్ రెడ్డి కిపెందుర్తి నియోజకవర్గ అగ్రిగోల్డ బాధితుల బాసట కమిటీ కన్వీనర్ పైల హరీష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా పైల హరీష్ మాట్లాడుతూ అగ్రిగోల్డ పాపం లక్షలాది ప్రజలకు శాపంగా పరిణమించడానికి ప్రధాన కారకుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.అప్పటి ముఖ్యమంత్రి హోదాలో బాధితుల పక్షాన నిలవాల్సిన చంద్రబాబు అగ్రిగోల్డ యాజమాన్యంతో చేసుకున్న లోపాయికారి ఒప్పందం ఫలితంగా నాటి ప్రభుత్వ పెద్దలు , ఆ పార్టీకి చెందిన ప్రముఖ నేతలు బాధితుల నెత్తిన శఠగోపం పెట్టి ప్రజల సొమ్ము తో కొన్న విలువైన ఆస్తులను అప్పనంగా కైంకర్యం చేయాలని కుట్ర పన్నారు అని ఎద్దేవా చేసారు. 1996 నవంబర్ 9న సెబీ పర్మిషన్ లేకుండా అక్రమంగా పుట్టిన అగ్రిగోల్డ్ కు అడ్డగోలుగా అనుమతులు ఇచ్చి దాన్ని ప్రోత్సాహించింది ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.అగ్రిగోల్డ్ పెరిగింది తెలుగుదేశం హయాంలోనే అని

పామ్ ల్యాండ్, గ్రీన్ విల్లా సూర్యప్రభ ,సూర్యకాంతి ,తదితర 176 అగ్రిగోల్డ్ సిస్టర్ కంపెనీలలో కరెంట్ ప్రాజెక్టు పెట్టింది అన్నారు.అన్నింటికి అనుమతులు ఇచ్చింది చంద్రబాబే అని అగ్రిగోల్డ్ బోర్డు తిప్పింది- తెలుగుదేశం హయాంలోనే 32 లక్షల మంది ప్రజల నుంచి 6 లక్షల మంది ఏజెంట్ల ద్వారా 6800 కోట్ల రూపాయల ను వసూలు చేసి 2014 డిసెంబర్ లో బోర్డు తిప్పేసింది అన్నారు.అగ్రిగోల్డ్ ఆస్తుల పై కన్నేసిన తెలుగుదేశం అగ్రనేతలు 2014 నుంచి 2019 వరకు కంపెనీ యాజమాన్యాంతో కుమ్మక్కై ప్రజలకు రిటర్న్ పేమెంట్ ఇవ్వకుండా తొక్కిపెట్టి విలువైన అగ్రిగోల్డ్ ఆస్తులను కాజేశారు అన్నారు. నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అగ్రిగోల్డ్ యాజమాన్యంతో కుమ్మక్కైన ఫలితంగా 300 మంది బాధితులు అనేక రూపాలలో ఆత్మహత్య లు చేసుకున్నారు అన్నారు.ఇది చూసి చలించిపోయిన నాటి ప్రతిపక్ష నేత వై యస్ జగన్ 2017 జులై 14వ తేదీన అగ్రిగోల్డ్ బాధితుల బాసట కమిటీ ఏర్పాటుచేశారు అని తెలిపారు. వై.యస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్య మంత్రి అయిన తర్వాత ఆనాడు చంద్రబాబు చేసిన తప్పులను సరిదిద్దే రీతిలో బాధితులకు న్యాయం చేస్తున్నారు అన్నారు, అగ్రిగోల్డ్ బాధితుల కష్టాలను బాధలను తన 3648 కిలో మీటర్ల దగ్గరగా చూసిన జగన్మోహన్ రెడ్డి , అధికారంలోకి రాగానే వారికి డబ్బులు చెల్లించే కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు.పదివేలలోపు డిపాజిట్ దారులైన 3 లక్షల 40 వేల మందికి సుమారుగా 240 కోట్లు రూపాయల ను ఇప్పటికే చెల్లించింది.మరలా ఈ నెల 24 న 20 వేల లోపు డిపాజిట్లు కట్టిన బాధితులందరికి డబ్బులు చెల్లిసుతున్నామని అన్నారు. మొత్తం అగ్రిగోల్డ బాధితుల కు న్యాయం చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నప్పటికి న్యాయస్థానల పరధులకు లోబడి కొంత అసౌకర్యం ఇబ్బందులు ఏదురైనా మాట వాస్తవం అయితే అగ్రిగోల్డ బాధితులను ఆదుకోవడంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని పైల హరీష్ అన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి కి ,పెందుర్తి శాసన సభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ కి ,రాష్ట్ర సి.ఇ.సి సభ్యులు పైల శ్రీనివాసరావు కి పెందుర్తి అగ్రిగోల్డ్ బాధితుల బాసట కమిటి కన్వీనర్ ప్రత్యేక కృతజ్ఞతలు మరియు అభినందనలు తెలియజేశారు.

# ఏయూసిఈ తో శాంసంగ్ ఎంఓయూ



సమావేశంలో ప్రసంగిస్తున్న వీసీ ప్రసాద రెడ్డి

ఆంధ్రవిశ్వవిద్యాలయం: ఏయూ ఇంజనీరింగ్ కళాశాల(అటానమస్)తో శాంసంగ్ సంస్థ ఎంఓయూ చేసుకుంది. దీనిలో భాంగా ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులతో కలసి శాంసంగ్ రీసెర్చ్-డెవలప్మెంట్ సెంటర్ పనిచేస్తుంది. దీనికి సంబంధించిన ఆరంభ కార్యక్రమం సోమవారం వర్చువల్ విధానంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ...

భవిష్యత్ సవాళ్లకు, సాంకేతిక వికాసానికి అనుగుణంగా అవసరమైన పరిశోధనలు, ఆవిష్కరణలు జరపడానికి ఈ ఎంఓయూ ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. సాంకేతికత లాభదాయకంగా చేయడానికి శాంసంగ్ పని చేస్తోందని, ఈ ప్రక్రియలో ఏయూ భాగం కావడం మంచి పరిణామమన్నారు. విద్యార్థులకు ఇటువంటి ఎంఓయూలు ఉపయుక్తంగా నిలుస్తాయన్నారు.

ఇంజనీరంగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు మాట్లాడుతూ సమాజ ఉప యుక్తంగా పరిశోధనలు జరపడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. యూజీ, పీజీ,పరిశోధకులు, ఆచార్యులు దీనిలో భాగం అవుతారని తెలిపారు. కార్యక్రమం సమన్వయకర్త ఆచార్య పి.మల్లి కార్జున రావు మాట్లాడుతూ ప్రత్యక్ష పరిశోధన జ్ఞానం, అవకాశం ఏర్పడతాయన్నారు. శాంసంగ్ గ్లోబల్ ఆర్ అండ్ డి విభాగం జిఎం సురేష్ మాట్లాడుతూ దీర్ఘ కాలిక అనుబంధానికి ఇది నాందిగా నిలు స్తుందన్నారు.

కార్యక్రమంలో ఆర్ అండ్ డి విభాగం మేనేజర్ ప్రసేన్ జిత్ ఠాగూర్, ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ఆచార్యులు, పరిశోధ కులు తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక ఉపాధ్యాయులు పదోన్నతులకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల ఏపీ ఎంటిఎఫ్ హర్షం

***ముస్సిపల్ ఉపాధ్యాయుల పదోన్నతులకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేసిన ఏపి ఎంటిఎఫ్ యూనిట్***

భీమునిపట్నం : ఏపీ రాష్ట్రవ్యాప్తంగా రెండు సంవత్సరాల నుంచి ఎదురు చూస్తున్న మున్సిపల్ ఉపాధ్యాయుల వివిధ కేటగిరీలకు చెందిన పదోన్నతులకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఏ పి ఎం టి ఎఫ్ యూనిట్ తరపున రాష్ట్ర అధ్యక్షులు టీ వెంకట్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ఎం రవి సిద్ధార్థ హర్షం వ్యక్తం చేశారు. ఏ పీ ఎం పీ ఎఫ్ విశాఖ జిల్లా అధ్యక్షులు పి వి ఎస్ చంద్ర రావు ప్రధాన కార్యదర్శి అమర్నాథ్ తెలిపారు. వారంలో షెడ్యూల్ ఇవ్వడానికి పురపాలక పరిపాలనా విభాగం అధికారులు సిబ్బంది సన్నద్ధమవుతున్నారు అని చెప్పారు. అయితే అదే తరహాలో బదిలీలకు కూడా షెడ్యూలు ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ పక్షాన ప్రభుత్వానికి మంత్రివర్యులు ఉన్నతాధికారులకు ఇప్పటికే పలుమార్లు ప్రాతినిధ్యం చేయడం జరిగిందని తెలిపారు బదిలీల షెడ్యూలు కూడా ప్రకటించాలని కోరుతున్నామని తెలిపారు ఉన్నతన ప్రక్రియను చేపట్టక పోవడం వల్ల ఇప్పటివరకు ఎన్నో ఉన్నత పాఠశాల ఇన్చార్జి పాలనలో తీవ్ర నష్టం వాటిల్లింద నీ గత రెండు సంవత్సరాల నుండి ఎంతో మంది అర్హత కలిగిన సీనియర్ ఉపాధ్యాయులు ఖాళీలు ఉన్నప్పటికీ పదోన్నతులు లేక తీవ్ర నష్టపోయి చాలామంది మనోవేదనతో పదవీవిరమణ చెందారని తెలిపారు.

ఎప్పటికైనా అనుమతి ఇచ్చినందు కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, పురపాలక మంత్రి బొత్స సత్యనారాయణ పురపాలక ముఖ్య కార్యదర్శి లక్ష్మి లకు ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు.

# పనులు చూసి చూడనట్లు వదలను

**- నాణ్యతల్లో రాజీపడొద్దు - పనులు నాసిరకంగా ఉంటే చర్యలు తీవ్రంగా ఉంటాయి - ఐటీడీఏ పిఓ గోపాలక్రిష్ణ రోణంకి**





పాడేరు : భవన నిర్మాణపనుల నాణ్యతల్లో రాజీపడొద్దని సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాలక్రిష్ణ ఆదేశించారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో గిరిజన గిరిజన సంక్షేమశాఖ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో మనబడి నాడు నేడు, రైతు భోరోసా కేంద్రాలు, గ్రామసచివాలయం భవన నిర్మాణాలు,వైఎస్సార్ హెల్త్ క్లినిక్లు, డిజిటల్ లైబ్రెరీలు, బల్క్ మిల్క్ కూలింగ్ సెంటర్ల నిర్మాణాల పురోగతి పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు నాసిరకంగా ఉంటే చూసి చూడనట్లు వదలనని, చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరికలు జారీచేశారు. ఉదాసీన వైఖరి ఉంటే మార్చుకుని పనిచేయాలన్నారు. బిల్లులు చెల్లింపులో జాప్యం జరగదని ,పనులు వ్యక్తిగతంగా పరిశీలించి చెల్లిస్తామని చెప్పారు. ఐటీడీఏ పరిధిలో ఉపాధిహామీ కన్వర్జెన్సీలో జరుగుతున్న పనులు శత శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. మంజూరైన నిధులు ప్రణాళికాబద్ధంగా ఖర్చు చేయాలన్నారు. నిధులు ఖర్చు చేయకుండా వెనక్కి మళ్లడానికి అవకాశం ఉండకూడదని పేర్కొన్నారు. ప్రత్యేక కేంద్ర సహాయ నిధులు(ఎస్ సి ఏ), నాబార్డ్, సిసిడిపి నిధులు సక్రమంగా వినియోగించాలని స్పష్టం చేసారు. విటీడీఏ ల ద్వారా చేయవలసిన పనులు జరగాలని, విటీడీఏ యేతర పనులు ఆన్లైన్ టెండర్ ప్రక్రియ లోనే పనులు చేయాలన్నారు. పనులు ప్రారంభానికి ముందు, పనులు జరుగుతున్న తీరు,పనులు పూర్తి చేసిన తరువాత కామ్ స్కానర్ తో ఫోటోలుతీసి తేదీ తో సహా సమర్పించాలని అన్నారు. మనబడి, నాడు నేడులో367 పాఠశాలలు అభివృద్ధి చేశామని చెప్పారు. నేటికి17 పాఠశాలలు ప్రాజెక్ట్ క్లోజ్ చేయవలసి ఉందన్నారు. రెండవ విడత నాడు నేడు పనులు అంచనాలపై అధికారులకు వర్కుషాప్ నిర్వహిస్తామని చెప్పారు.నాడు నేడు పనులు అన్ని పాఠశాలల్లో ఒకేవిధంగా జరగాలన్నారు. రెండవ విడత నాడు నేడు పనులకు ఎస్టిమేషన్లు పక్కాగా వేయాలన్నారు. ఎమ్మెల్యేలు చెప్పిన పనులపై దృష్టి : స్థానిక శాసన సభ్యుల సూచించిన పనులపై దృష్టి పెట్టాలని అన్నారు. తాను క్షేత్ర స్థాయిలో పర్యటించి టూర్ నోట్ లో ఇచ్చిన ఆదేశాలు అమలు చేయాలని ఆదేశించారు నిర్మాణపనులలో స్థానిక సర్పంచుల భాగస్వామ్యం ఉండాలన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన నిధులు సక్రమంగా ఖర్చు చేయాలన్నారు. మంజూరు చేసిన పనులు ముమ్మరంగా జరగాలన్నారు.మంజూరు చేసిన ప్రతి పని ప్రారంభించాలని సూచించారు. బజార్లు నిర్మాణం అక్టోబర్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని చెప్పారు.ఈ సమావేశంలో గిరిజన సంక్షేమశాఖ పాడేరు ఈఈ, కె.వి.ఎస్.ఎన్కుమార్, అరకు ఈఈ శ్రీనివాస్, పంచాయతీ రాజ్ పిఐయు ఈఈ శ్రీనివాసరావు, డీఈలు, ఏఈఈ లు తదితరులు పాల్గొన్నారు.

## మండపర్తి పందిరి మామిడి వలస గ్రామాల్లో

# మంచి నీటి సౌకర్యం కల్పించాలి

### సీపీఎం పార్టీ నాయకులు మామిడి కృష్ణ





అనంతగిరి : అనంతగిరి మండలం కాశీపట్నం పంచాయతీ పరిధిలో గ్రామాల్లో మంచినీటి పట్టాల సమస్యలను పరిస్కారం చేయాలని సిపిఎం పార్టీ ఆద్వర్యంలో సచివాలయంలో ధర్నా చేయడం జరిగింది.ఈ సందర్భంగా కాశీపట్నం పంచాయతీ సిపిఎం నాయకులు మామిడి. కృష్ణ .కాకర.సింగులు మాట్లాడుతూ మండపర్తి పందిరివలస, మర్రిమానువలస, అంజలిగుండం,కాటిమానివలస, గ్రామాల్లో మంచినీటి సౌకర్యం కల్పించాలని పంచాయతీ పరిధిలో ఫారెస్టు పట్టాలు ఇవ్వాలని,పింఛన్లు ఇవ్వాలని, రేషన్ కార్డులు ఇవ్వాలని పంచాయతీ సచి వాలయంలో సెక్రటరీ. రామస్వామి, వి.ఆర్.ఒ మానవతీకి సమస్యలు పరిష్కరించాలని విన్నతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గరిడిపల్లి దేముడు పల్లం.రాములు, ఆడారి సన్యాసి, సియాద్రి. రాము సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమ్మవారు ఆలయ నిర్మాణానికి భూమిపూజ



అచ్యుతాపురం : మండలంలో సెజ్ కు కూతవేటు దూరంలో ఉన్న మాటూరు గ్రామంలో గ్రామ దేవత శ్రీ నూకాంబిక అమ్మవారు ఆలయ నిర్మాణానికి సోమవారం భూమిపూజ నిర్వహించారు .

ఈ కార్యక్రమంలో....

వైసిపి మండల నాయకులు కోనా బుజ్జి, గ్రామ పెద్దలు ఎన్ అచ్యుతరామరాజు , సర్పంచ్ కె కె రమేష్ బాబు, ఉత్సవ కమిటి ఛైర్మన్ కె కె శ్రీనుబాబు, కార్యదర్శి కె వి రమణ, శరగడం శ్రీ రామచంద్ర మూర్తి ,కె కె బాబ్జిబాబు, కె.కె మనోజ్ బాబు, జి అప్పారావు, మిలట్రీరాజు, కె కె హరిబాబు, జి.నారాయణబాబు తదితరులు పాల్గొన్నారు.

# సత్య గంగరాజుకు జాతీయ అవార్డు

## త్వరలో అనాధ ఆశ్రమం నిర్మాణం



సబ్బవరం : మండలకేంద్రంలో సోమవారం మదర్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ వి.సత్యాగంగరాజు విలేకర్లతో మాట్లాడుతూ త్వరలో అనాధాశ్రమం నిర్మాణము జరుగుతున్నదని విలేకర్లతో తెలిపారు. స్థానిక మదర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ వి సత్య గంగ రాజు కి యూనివెర్సల్ డెవోలప్మెంట్ కౌన్సెల్ జాతీయ సేవారత్నా అవార్డు కి ఎంపిక అయ్యారు. ఈ వావార్డ్ ను ఈ నెల 27 న బెంగుళూర్ లో అందుకోనున్నారు సబ్బవరం లో అనేక స్వచ్చంద సేవలకు గాను గుర్థించి ఈ అవార్డు ను ప్రదానం చేయనున్నారు. ఈ అవార్డు రావటం పట్ల ట్రస్ట్ శభ్యులు అందరు ఆనందం వ్యాఖ్యం చేశారు ఈ కార్యక్రం లో డైరెక్టర్ శ్రీనివాసరావు, తారకేశ్వరి, చిట్టమ్మ, చైతన్య, కేరి రమేష్, విజయ రాధ కృష్ణ, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## మానాపురపు రమాదేవి అధ్వర్యంలో సిపిఎస్ రద్దు చేయాలని నిరసన




భీమునిపట్నం : మునిసిపల్ హై స్కూల్ లో జీవీఎంసీ ప్రాథమిక ప్రాథమికొన్నత పాఠశాలల ఉపాధ్యాయులు విశాఖ జిల్లా మహిళా ఏపి సిపిఎస్ అధ్యక్షురాలు మానాపురపు రమాదేవి అధ్వర్యంలో సిపిఎస్ రద్దు చేయాలని కోరుతూ నినాదాలు చేశారు.

# అల్లూరి సీతారామరాజు పేరుపై పోస్టల్ కవర్ విడుదల



గొలుగొండ : మండలంలో కేడీపేట అల్లూరి పార్కులో సోమవారం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు కేడిపేట పోలీస్స్టేషన్పై దాడి చేసి వంద సంవత్సరాలు అయిన నేపథ్యంలో ఆయన పేరుపై పోస్టల్ కవర్ను అనకాపల్లి ఎంపీ సత్యవతి, నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్గణేష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్ నుండి వరకు జాతీయ యువజన సంఘం ఆధ్వర్యంలో సిబ్బంది పలువురు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంపీ ఎమ్మెల్యే పోస్టల్ సిబ్బంది అల్లూరు సమాధికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అల్లూరి యువజన సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు, అల్లూరి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వబ్బలరెడ్డి సుబ్రహ్మణ్యం, కార్యదర్శి లాయర్ రామాదేవి, శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, బాబ్జి, స్థానిక సర్పంచ్ లోచల సుజాత, తహశీల్దార్ వెంకటేశ్వరరావు, చిటికెల భాస్కరనాయుడు, తపాలశాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితులకు మొత్తం నగదు ఇవ్వాలి

**- టీడీపీ నేత సూర్యనారాయణ**



దేవరాపల్లి : అగ్రిగోల్డ్ బాధితులకు మొత్తం నగదు ఇవ్వాలని దేవరాపల్లిమండల టిడిపి అధ్యక్షులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం కాశీపురం లో ఆయన నివాసంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, అగ్రిగోల్డ్ ఆస్తులు అండర్ వ్యాల్యూకి దారాదత్తం చేయరాదని పేర్కొన్నారు. దశలవారీగా మద్య నిషేధం చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. నిత్యావసర ధరల పై ఈనెల 28న నిరసన కార్యక్రమాలు చేపట్టాలని టిడిపి చీఫ్ చంద్రబాబు ఇప్పటికే పిలుపునిచ్చారని, తెలిపారు. అలాగే ప్రభుత్వం రూ. 413 కోట్ల ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు డిపాజిట్ చేశామని చెబుతున్న నేటికి ఆ సొమ్ము కాంట్రాక్టర్లకు అందలేదన్నారు. ఇదిలా ఉండగా మాడుగుల నియోజకవర్గం లో ప్రధాన సమస్య దేవరాపల్లి-ఆనందపురం రోడ్డు పనులు నేటికీ పూర్తి కాకపోవడం ఈ ప్రభుత్వం ప్రజా పాలకులకు అర్థం పడుతుందన్నారు.

## నేడు గ్రామ దేవత సన్యాసమ్మకు వెండి కవచం ప్రతిష్ట



దేవరాపల్లి : మండల కేంద్రంలోని దేవరాపల్లి గ్రామ దేవత సన్యాసమ్మ అమ్మవారికి మంగళవారం వెండి కవచం ప్రతిష్ట జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ వరదపురెడ్డి లలితా నాయుడు స్థానిక విలేకరులకు తెలిపారు. మంగళవారం ఉదయం వరదపురెడ్డి సన్యాసి నాయుడు ఇంటి దగ్గర నుంచి ఊరేగింపుగా వెళ్లి ఉదయం ఎనిమిది గంటలకు శ్రీ సన్యాసమ్మ అమ్మవారికి వెండి కవచం ప్రతిష్ట జరుగుతుందని ఆయన తెలిపారు. దాతల సహకారంతో 8.30 కేజీల వెండి కవచం తయారు చేయడం జరిగిందని, ఈ కవచాన్ని అమ్మవారి ప్రతిష్ట చేయడానికి గ్రామస్తులు అందరూ పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాన్ని పొందుతారని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ మాడుగుల ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు పాల్గొంటారని అన్నారు. ప్రతి ఒక్కరు కోవిడ్ నిబంధనలు పాటిస్తూ అమ్మవారి మొక్కులు తీర్చుకుంటారని లలితా నాయుడు అన్నారు.

## రాష్టంలో అధికారంలో ఉన్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేస్తుంది

### వైయస్సార్సీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బొడ్డు అప్పలనాయుడు వెల్లడి



విశాఖపట్నం : అగ్రిగోల్డ్ పాపం లక్షలాది ప్రజలకు శాపంగా పరిణమించడానికి ప్రధాన కారకుడు మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు ప్రధాన కారణమని వైయస్సార్సీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బొడ్డు అప్పలనాయుడు ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం తూర్పు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి హోదాలో అగ్రిగోల్డ్ బాధితుల పక్షాన నిలవాల్సిన చంద్రబాబును అగ్రిగోల్డ్ యాజమాన్యంతో చేసుకున్న ఫలితంగా ఆనాటి ప్రభుత్వం పెద్దలు ఆ పార్టీకి చెందిన ప్రముఖ నేతలు బాధ్యతలు నెత్తిన శఠగోపం పెట్టి ప్రజల సొమ్మును దోచుకు తింటున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలుగుదేశం పాలనలో మూడు వందల మంది అగ్రిగోల్డ్ బాధితులు బలవంతంగా ఆత్మహత్యకు పాల్పడ్డారని దీనికి కారణం అప్పటి ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేత చంద్రబాబు ప్రధాన కారణమని ఆరోపించారు. రాష్ట్రంలో అగ్రిగోల్డ్ బాధితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అప్పుడు ప్రతిపక్షనేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి 2017 జులై 14 తేదిన అగ్రిగోల్డ్ బాధితుల బాసట కమిటీ ఏర్పాటు చేసి కోఆర్డినేటర్ గా నియమించడం జరిగిందని ఆనాటి నుంచి నేటి వరకు అగ్రిగోల్డ్ బాధితుల పక్షాన వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిలబడి వారికి రావలసిన సొమ్ము సకాలం అందజేస్తున్నామని గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర లో అగ్రిగోల్డ్ బాధితులకు అధికారం రాగానే పూర్తిగా న్యాయం చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం 1650 కోట్లు బాధితులకు న్యాయం చేస్తానని ప్రకటించడం జరిగిందని అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి బడ్జెట్లో 200 కోట్లు కేటాయించి పదివేల రూపాయలు లోపు డిపాజిట్ చేసిన మూడు లక్షల 40 వేల మంది అగ్రిగోల్డ్ బాధితులకు 240 కోట్ల రూపాయల నగదు అగ్రిగోల్డ్ బాధితులకు అందించడం జరిగిందని గుర్తుచేశారు. అదేవిధంగా 20 వేల లోపు ఏ పార్టీ చేసిన 13 లక్షల 83 వేల 554 మంది బాధితులకు 500 కోట్ల రూపాయలతో న్యాయం చేసేందుకు జగన్మోహన్రెడ్డి సిద్ధంగా ఉన్నారని ప్రతిపక్ష నేతలకు తెలియజేశారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర లో అగ్రిగోల్డ్ బాధితులకు ఏ విధమైన హామీ ఇచ్చారు ఆ హామీని అమలు చేసే విధంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. తమ ప్రతిపక్షం ఉన్నప్పుడు అగ్రిగోల్డ్ బాధితుల బాసట కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరాహార దీక్షలు ధర్నాలు తో పాటు ప్రభుత్వ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమం చేపట్టడం జరిగింది అని, తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అగ్రిగోల్డ్ బాధితులకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలతో పాటు వారికి న్యాయం చేసే దిశగా తమ ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మో హన్రెడ్డి అనుక్షణం తపిస్తూ ఉన్నారని తెలిపారు. అప్పటి అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ పెద్దలు అగ్రిగోల్డ్ బాధితులకు ఎలాంటి న్యాయం చేయకపోగా అగ్రిగోల్డ్ యాజమాన్యంతో కుమ్మక్కై ప్రజల ఆస్తు లను దోచుకునేందుకు పరిపాలన చేసిన అలాంటి పెద్దలు నేడు తమ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు హక్కు లేదని తెలుగు దేశం పార్టీ నేతలకు గీత బోధ చేశారు. తెలుగుదేశం పాలనలో 32 లక్షల మంది ప్రజల నుంచి ఆరు లక్షల మంది ఏజెంట్ల ద్వారా 6,500 కోట్ల రూపా యలను వసూలు చేసి 2014డిసెంబర్ లో అగ్రిగోల్డ్ బోర్డు తిప్పేసింది అని గుర్తు చేశారు. తెలుగుదేశం పాలనలో అగ్రిగోల్డ్ బాధితులకు ఒక్క రూపాయి కూడా సహాయం చేయకుండా వందలాది మంది ప్రాణాలు బలితీసుకుందిని, తెలుగు దేశం పార్టీ నేతలు రాజకీయ లబ్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదని మండిపడ్డారు. చంద్రబాబు చేసిన తప్పులను ఇప్పుడు తమ ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులకు పూర్తి న్యాయం చేసే విధంగా సరైన నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

తమ ప్రభుత్వం గత పాదయాత్రలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పద్మనాభ మండలంలో మాజీ ఎంపీటీసీ గోపీబాబు రాజు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ అన్న విద్య కానుకను అందజేస్తున్న

### అరుకు శాసన సభ్యుడు చెట్టి పాల్గుణ



అనంతగిరి : అనంతగిరి మండలం, కొండిబ గ్రామపంచాయతి కేంద్రములో గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను అరుకు శాసన సభ్యుడు చెట్టి.ఫాల్గుణ సందర్శించి జగనన్న విద్యా కానుకను పంచాయతి సర్పంచ్ పంచాడి. పున్నమ్మ తో కలిసి పంపిణీ చేయడం జరిగింది.

ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఎల్.బి. వెంకటరావు విద్యార్థు లకు ప్రభుత్వ అందిస్తున్న సామాగ్రిని వివరించారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు ఎమ్పిడిఓ నహేష్, తహసీల్దారు వర ప్రసాద్,మండల నాయకులు, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు. రామ్ ప్రసాద్, నరాజి. మల్లేశ్వర రావు, జయసుధ, రామకృష్ణ, చినతల్లి మొదలగువారు పాల్గొన్నారు.



కాకినాడ పెట్రోలియం కెమికల్ & పెట్రోకెమికల్ ఇన్వెస్టుమెంట్ రీజియన్ చైర్ పర్సన్ చొక్కాకుల లక్ష్మి వెంకటరావు దంపతులను సీతమ్మధారలోని వారి నివాసంలో శ్రీకాకుళం జిల్లా, నరసన్నపేట నియోజకవర్గం వైస్సార్సీపీ కి చెందిన వాన గోపి (ఎంపీటీసీ), పొన్నాడ విజయ్ (ఎంపీటీసీ), పాగోటి రాజప్పలనాయుడు (మండల వైస్సార్సీపీ అధ్యక్షులు), కొర్ను రాజారావు, చిన్నాల మురళి మరియు విశాఖ లీగల్ సెల్ అద్యక్షులు కరణం కృష్ణ మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పుష్పగుచ్ఛం ఇచ్చి శభాకాంక్షలు తెలిపారు.

## గొలుగొండలో టంగుటూరి జయంతి వేడుకలు




గొలుగొండ : గొలుగొండ శాఖా గ్రంధాలయంలో గ్రంధాలయాధికారి ఎన్.రాజు బాబు ఆధ్వర్యంలో సోమవారం ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమం లో గొలుగొండ సర్పంచ్ కసిపల్లి అప్పారావ, గొలుగొండ రెసిడెన్షియల్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ కెవి.రమణ, హిందీ ఉపాధ్యాయులు ఎన్.సత్యనారాయణ, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మించాలంటూ సిపిఎం ధర్నా

అనంతగిరి : గిరిజన గ్రామాల్లో రోడ్లు నిర్మించాలంటూ సిపిఎం పార్టీ ధర్నా నిర్వహించింది. అనంతగిరి పంచాయితీ సచివాలయం ఎదుట నిర్వహించిన ధర్నా లో సిపిఎం నేత సోమల నాగులు మాట్లాడుతూ అనంతగిరి నుండి రేగం మీదుగా పెదబయలు రోడ్డు, లక్ష్మీపురం జంక్షన్ నుండి రాజుపాక,అలాగే బొరజొల రోడ్డు నిర్మాణాలు పూర్తి చేయాలని, మన్యంలో రహదారులు లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్య గ్రహించి అధికారులు తక్షణమే రోడ్లను నిర్మించాలని డిమాండ్ చేశారు. అనంతరం అనంతగిరి సర్పంచ్, కార్యదర్శి కి వినతి పత్రన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు సోమెల నాగులు, వార్డు మెంబర్ సుబ్బారావు ,చిట్టం వెంకటరావు, ఉప్ప సర్పంచ్ పాంగి అర్జున్, చిన్న గంగులు తో పాటు వివిధ గ్రామస్థులు పాల్గొన్నారు.

## గిరిజనులు జీవితంలో 'వందన వికాసం' నింపుతామన్న

### అరకు శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ



అనంతగిరి : అనంతగిరి మండలం కొండిబ గ్రామపంచాయతీ పరిధిలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వందన వికాస కేంద్రం ఎమ్మెల్యే శ్రీ చెట్టి పాల్గొణ చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజనులు వందనం వికాస కేంద్రం సద్వినియోగం చేసుకోవాలని తామే స్వయంగా ఆదివాసి ఆకులు , చింతపండు కొండ చీపుర్లు కరక్కాయలు సేకరించుకుని ఆదివాసి ఆకులను మిషన్ ద్వారా ఇస్త్రీ ఆకులు గా తయారు చేసి చింతపండు మిషన్ ద్వారా చింతపండు కేకును తయారుచేసి వాటి ధరలు తామే నిర్ణయించుకుని విక్రయాలు జరపాలని సూచించారు. కొండిబ సర్పంచ్ పున్నమ్మ మాట్లాడుతూ గ్రామంలో గల మంచినీటి సమస్య రోడ్డు సమస్యలను ఎమ్మెల్యే గారికి, అధికారులకు తెలియజేస్తూ సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కొండిబ స్కూల్ కు సందర్శించడం జరిగింది.వెలుగు ఏ పి డి మురళి మాట్లాడుతూ ఈ నెలలో పదిహేను రోజులపాటు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి గిరిజనులు అందరికీ అవగాహన కల్పిస్తామని తెలిపారు.అందులో వచ్చే లాభనష్టాలను గిరిజనులు అనుభవించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న నవరత్నాలు వంటి పథకాలను ప్రజలందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పీ.పున్నమా, ఎస్టి సెల్ అధ్యక్షులు శెట్టి గంగాధర్ స్వామి. మండల పార్టీ ప్రెసిడెంట్ శెట్టి ఆనంద్,.మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొర్రసూర్యనారాయణ, పార్టీ సీనియర్ నాయకుడు గంగన్న దొర. వెలుగు సిబ్బంది .గ్రామ పంచాయతీ సిబ్బంది. పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## యారాడ 'అరటి పండ్ల'కు 'భలే గిరాకీ'



గాజువాక: యారాడ అరటి పండ్లకు భలే గిరాకీ ఉంది. సముద్రపు ఒడ్డున వందల ఎకరాల్లో ఎన్నో ఏళ్లుగా యారాడ రైతులు అరటిని పండిస్తు జీవనం సాగిస్తున్నారు. ఈ అరటి పంటే వారి జీవనాధారం. రుచికి మారుపేరైన ఈ అరటి పండ్లుకోసం అటు వ్యాపారస్తులు,ఇటు వినియోగదారులు ఎగబడుతుంటారు. ఈ అరటి పండ్లు ఎంతో రుచిగా ఉంటాయి. ఈ పండ్లపై ఒక్క మచ్చ కూడా ఉండక పోవడం వీటి ప్రత్యేకత. యారాడ నుంచి ప్రతి బుధ, ఆదివారాలలో వందల అరటి గెలలను మల్కాపురం పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న ఏకేసీ కాలనీ జంక్షన్‌కు తీసుకొచ్చి అమ్ముతుంటారు. ఈ అరటి గెలల కోసం పారిశ్రామిక ప్రాంతం నుంచి అనేక మంది వేకువజామునే ఏకేసీ కాలనీ జంక్షన్‌కు చేరుకుంటారు. ఈ అరటి గెలలు హాట్‌కేక్‌ల్లా అమ్ముడుపోతాయి. బయట మార్కెట్‌తో పోల్చుకుంటే ఇక్కడ అరటి గెలల ధర కూడా తక్కువగానే ఉంటుంది. ముఖ్యంగా మహిళా రైతులే అరటి పండ్లను అమ్ముతుంటారు. వారే పంటను పండిస్తుంటారు. అయితే ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు ఈ రైతులు నష్టాన్ని చవి చూస్తున్నారు. ఎందుకుంటే ఇక్కడ రైతుల భూములకు సంబంధించిన పాస్‌పుస్తకాలు లేవు. అందువల్ల ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయం అందక పోవడం ప్రధాన కారణమని రైతులు వాపోతున్నారు.

## సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అగ్రిగోల్డ్ బాధితులు



కొయ్యూరు : కొయ్యూరు మండలం కొండగోకిరి పంచాయతీ గుజ్జిమానుపాకల గ్రామంలో అగ్రిగోల్డ్ భాదితులు సోమవారం ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ మా డబ్బులను తిరిగి ఇప్పిస్తున్నందుకు గాను సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో మండల వైసిపి అధ్యక్షులు జల్లి బాబులు, సర్పంచ్ ముసిలినాయుడు, సినీ నటులు జోగినాయుడు, మండల వైసిపి నాయకులు బడుగు రమేష్,గాడి సత్తిబాబు, గాడి అచ్చిరాజు, సచివాలయ సిబ్బంది, అగ్రిగోల్డ్ బాధితులు పాల్గొన్నారు.

## రైతులు కాలిబాటలు వేసుకోవాలి

మాకవరపాలెం : వరినాట్లు వేసిన అనంతరం కాలిబాటలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి చిరంజీవి రైతులకు సూచించారు. మండలంలో ఇటీవల భారీ వర్షాలు కురవడంతో వరినాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో వ్యవసాయ సిబ్బంది రైతులకు కాలిబాటలు తీసుకోవడంపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ నాట్లు వేసిన వెంటనే లేదా వారం రోజుల తర్వాత తూర్పు, పడమరగా కాలిబాటలు తీసుకోవాలన్నారు. తద్వారా పంటకు గాలి, వెలుతురు బాగా తగిలి దోమపోటును నివారించవచ్చునన్నారు. దీంతో పాటు ఎరువులు, పురుగు మందుల పిచికారీ చేసేందుకు అనువుగా ఉందన్నారు. రైతులు ఈ సూచనలను తప్పనిసరిగా పాటించాలన్నారు.

## జగనన్న కాలనీలో తాగునీటి పనులకు ప్రతిపాదనలు

మాకవరపాలెం : మాకవరపాలెం మండలంలో జగనన్న ఇళ్ల కాలనీలో తాగునీటి పనుల కోసం రెండు కోట్ల రూపాయలకు ప్రతి పాదనలు పంపించామని గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం ఏఇఇ రాజేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. మండలంలో 30 కాలనీలలో తాగునీటి మినీ ట్యాంక్‌ల నిర్మాణం, వీధికొకటి చొప్పున కొళాయి ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇళ్ల నిర్మాణాలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ప్రభుత్వం నుండి పనులు మంజూరు కాగానే ప్రారంభిస్తామన్నారు. పనులకు 4కోట్ల రూపాయలకు టెండర్లు ఖరారయ్యాయని, ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు.

## ఎన్‌హెచ్‌ఆర్‌సి జిల్లా కన్వీనర్ గా ఎస్ వి. శ్రీనివాస్ నియామకం




దేవరాపల్లి : జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ నేతృత్వంలోని విశాఖ జిల్లా జాతీయ మానవ హక్కుల కమిటీ కన్వీనర్ గా డాక్టర్ శ్రీమంతుల వెంకట శ్రీనివాస్ నియమితులయ్యారు. ఇటీవల విశాఖలో జరిగిన ఒక కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్ కు నీతి అయోగ్ (కేంద్ర ప్రభుత్వం అనుబంధం) జాతీయ అధ్యక్షులు డాక్టర్ పి. సంపత్ కుమార్ నియామక పత్రాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు.

ఈయన పదవి కాలం మార్చి 2023 వరకు కొనసాగుతుందని వారు అందజేసిన ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా కమిటీ కన్వీనర్ గా నియమితులైన డాక్టర్ ఎస్. వి శ్రీనివాస్ ను వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అంబేద్కర్ ఇండియన్ మిషన్ మండల అధ్యక్షులు కాటపల్లి అప్పారావు తదితరులు అభినందించారు.

# గీతం అడ్మిషన్ల సమాచారం

సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ద్వారా నిర్వహిస్తున్న ఎంబిఎ, బిబిఎ, బికామ్, కోర్సులలో 2021 విద్యా సంవత్సరం ప్రవేశాలు నిర్వహిస్తున్నారు. అండర్ గ్రాడ్యుయేట్ స్థాయిలో బిబిఎ మేనేజ్‌మెంట్ అకౌంటింగ్, బిబిఎ ఫిన్‌టెక్, బిబిఎ లాగిస్టిక్స్, బిబిఎ ఫైనాన్స్‌యల్ మార్కెట్స్, బిబిఎ బిజినెస్ అనలటిక్స్, బిబిఎ ఎంట్రపైన్యూర్ కోర్సులను, అంతర్జాతీయ అకౌంటింగ్ సంస్థలు సీమా, ఎసిసిఎలతో కలసి బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ కోర్సును, బికాం (ఆనర్స్) కోర్సును నిర్వహిస్తున్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ద్వారా నిర్వహిస్తున్న బిఎస్సీ, ఎమ్మెస్సీ కోర్సులలో ప్రవేశాలు నిర్వహిస్తున్నారు. ఇంటర్ బైపిసి సబ్జెక్టులతో ఉత్తీర్ణత అయిన విద్యార్థులకు బ్యాచులర్ ఆఫ్ ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్ (బిఇఎమ్), బ్యాచులర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (బిసిఎ), ఐదేళ్ల ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ,బిఎస్సీలో బయోకెమిస్ట్రీ, మైక్రోబయాలజీ, బయెఇన్ఫర్మేటిక్స్,బయోటెక్నాలజీ,ఫుడ్ టెక్నాలజీ కాంబినేషన్‌లతో కోర్సులను ఆఫర్ చేస్తున్నారు. అలాగే ఎంపిసి విద్యార్థులకు మేథ్స్,పిజిక్స్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్, స్టాటిస్టిక్స్ కాంబినేషన్‌లతో బిఎస్సీ డిగ్రీ కోర్సులను ఆఫర్ చేస్తున్నారు. డిగ్రీ పూర్తి చేసిన వారికి ఎమ్మెస్సీలో అప్లైడ్ మేథ్స్, ఫిజిక్స్, డేటా సైన్స్, ఎలక్ట్రానిక్స్ సైన్స్, కెమిస్ట్రీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్, బయోకెమిస్ట్రీ, మైక్రోబయాలజీ, బయోటెక్నాలజీ, ఫుడ్ సైన్స్ టెక్నాలజీ కోర్సులు నిర్వహిస్తున్నారు.

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్ ద్వారా నిర్వహిస్తున్న నాలుగు సంవత్సరాలు కాల వ్యవధి గల బిఎస్సీ నర్సింగ్ కోర్సుకు, రెండేళ్ళ కాలవ్యవధి గల ఎమ్మెస్సీ నర్స్ ప్రాక్టీషనర్ ఇన్ క్రిటికల్ కేర్ (ఎన్‌పిసిసి) కోర్సుకు 2021 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు జరుపుతున్నారు. బిఎస్సీ నర్సింగ్ కోర్సులో ప్రవేశానికి ఇంటర్ మీడియట్‌లో బైపిసి కోర్సులో 45 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉండాలి. ఎమ్మెస్సీ నర్సింగ్ కోర్సులో ప్రవేశానికి బిఎస్సీ నర్సింగ్ కోర్సులో 55 శాతం ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులు.

గీతం స్కూల్ ఆఫ్ ఫిజియో థెరపీలో ఈ ఏడాది 2021 విద్యా సంవత్సరం నుంచి కొత్తగా నాలుగేళ్ళ కాలవ్యవధి గల ఫిజియో థెరపీ కోర్సుకు అడ్మిషన్లు ప్రారంభించారు. ఇంటర్‌లో బయాలజీ, పిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులలో 60 శాతం మార్కులు సాధించిన విద్యార్థులు ఈ కోర్సుకు ధరఖాస్తు చేసుకోవచ్చు. ఈ ఏడాది జాతీయ స్థాయిలో జరిగే నీట్ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారు లేదా గీతం ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారికి ప్రవేశాలు కల్పిస్తారు. గీతం విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లా ద్వారా ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు ఐదేళ్ల బిబిఎ, ఎల్ఎల్‌బి మరియు బిఎ, ఎల్ఎల్‌బి కోర్సులలో 2021 సంవత్సరానికి ప్రవేశాలు కల్పిస్తున్నారు. జాతీయ స్థాయిలో జరిగే కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (క్లాట్-2021) లో ర్యాంకు ఆధారంగా నేరుగా ప్రవేశాలు ఉంటాయి. ఇతరులు ప్రవేశ పరీక్ష ద్వారా అడ్మిషన్లు పొందవచ్చు. ఈ కోర్సులలో ప్రవేశానికి సంభందించి అర్హతలు, ఫీజల వివరాలు, ఆన్‌లైన్ ధరకాస్తులకు వెబ్ సైట్ www.gitam.edu ను పరిశీలించవచ్చు.

# బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేస్తే భారీ జరిమానా

**- జివిఎం సి కమిషనర్ డా. జి.సృజన**



విశాఖపట్నం :- బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేస్తే భారీ జరిమానా విధించాలని జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆమె నాలుగవ జోన్ నందు 28వ వార్డు పరిధిలోని జై సంతోషిమాత కోలనీ తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దస్పల్లా హిల్స్ పరిసరాలలో భావన నిర్మాణ వ్యర్థాలు అధికంగా కనిపిస్తున్నాయని, ఎన్ సిపి వారి వాహనాలు పార్కింగ్, పశువులను కడుతున్నారని, వారందరికీ అపరాధ రుసుం వసూలు చేసి, తక్షణమే వారిని ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. జై సంతోషిమాత కోలనీలో స్థానిక ప్రజలకు కమిషనర్ స్వయంగా మలేరియాపై అవగాహన కల్పించారు. మలేరియా సిబ్బంది వచ్చి అవగాహన కల్పిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. ప్రతి ఇంటికి వెళ్లి మలేరియా సిబ్బంది ఇంటి గోడపై ఏ తేదీన వస్తున్నారో తెలిపే పట్టిక పరిశీలించి సంతకం పెట్టాలని, ఇంటి ఇంటికి వెళ్ళని మలేరియా సిబ్బందికి షో కాజ్ నోటీసులను ఇవ్వాలని ప్రధాన వైద్యాధికారిని ఆదేశించారు. పిన్ పాయింట్ వారిగా పారిశుధ్య సిబ్బందిని సర్దుబాటు చేయడం లేదని, పారిశుధ్య సిబ్బంది రోడ్లను ఊడ్చి పోగులను వెంటనే తరలించడంలేదని శానిటరీ ఇన్స్పెక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, డిప్లోయేమ్మెంట్ ప్లాన్ ప్రకారం పారిశుధ్య సిబ్బందిని సర్దుబాటు చేయాలని, ఎవరికి నిర్దేశించిన పనిని వారిచే చేయించాలని, పోగులుగా పెట్టిన వ్యర్థాలను వెంట వెంటనే తరలించాలని, ప్రతిరోజు డోర్ టు డోర్ తడి-పొడి చెత్త వేరు వేరుగా సేకరించాలని ఆదేశించారు. స్థానిక సమస్యలపై ఏమైనా ఉంటే చెప్పాలని ప్రజలను అడగగా కాలనీలో కొన్ని చోట్ల స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని, వీధిదీపాలు సరిగ్గా వెలగడం లేదని, వీధి కుక్కలు ఎక్కువగా ఉన్నాయని, త్రాగు నీరు ప్రెజర్ తక్కువగా వస్తుందని తెలపగా, త్రాగు నీరు ప్రెజర్ పెంచాలని, వీధి దీపాలు వెలిగే విధంగా చూడాలని, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను, వీధి కుక్కలపై చర్యలు తీసుకోవాలని ఎఎంఒహెచ్ కు ఆదేశించారు. వార్డు వై.ఎస్.ఆర్.సి.పి. ఇంచార్జ్ పల్లా దుర్గారావు వార్డులోని పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకొనివచ్చారు. ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డా. కె.ఎస్.ఎల్.జి.శాస్త్రి, జోనల్ కమిషనర్ బి.వి.రమణ, కార్యనిర్వాహక ఇంజినీర్లు చిరంజీవి, గణేష్ బాబు, ఎఎంఒహెచ్ డా. సుధాకర్, అసిస్టెంట్ ఇంజినీరు విల్సన్, శానిటరీ సూపర్వైజర్ శ్రీనివాస్, మలేరియా ఇన్స్పెక్టర్ ప్రసన్న, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 'డయల్ యువర్ మేయర్' మరియు 'స్పందన' కార్యక్రమములు



విశాఖపట్నం :- డయల్ యువర్ మేయర్ కార్యక్రమంనకు 40 ఫోన్ కాల్స్, స్పందనలో 47 ఫిర్యాదులు వచ్చాయని జివిఎంసి మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. సోమవారం ఆమె జివిఎంసి సమావేశ మందిరం నందు ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు టోల్ ఫ్రీ నెంబర్ 1800-4250-0009 ద్వారా డయల్ యువర్ మేయర్ కార్యక్రమం, ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 01 గంట వరకు "స్పందన" కార్యక్రమం జివిఎంసి కమిషనర్ డా. జి. సృజనతో కలసి నిర్వహించారు. డయల్ యువర్ మేయర్ కార్యక్రమంలో రెండవ జోనుకు 05, మూడవ జోనుకు 07, నాలుగవ జోనుకు 04, అయిదవ జోనుకు 02, ఆరవ జోనుకు 07, ఏడవ జోనుకు 02, ఎనిమిదవ జోనుకు 12, ఇతరులుకు 01, మొత్తము 40 ఫిర్యాదులు ఫోను ద్వారా స్వీకరించారు. "స్పందన" కార్యక్రమంలో స్వీకరించిన 47 ఫిర్యాదులు: "స్పందన" కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా స్వీకరించిన ఫిర్యాదులు ఒకటవ జోనుకు 01, రెండవ జోనుకు 05, మూడవ జోనుకు 03, నాలుగవ జోనుకు 04, అయిదవ జోనుకు 06, ఆరవ జోనుకు 05, ఎనిమిదవ జోనుకు 06, మెయిన్ ఆఫీసు నకు 17, మొత్తము 47 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ ఫిర్యాదులను పరిశీలించిన కమీషనర్ ఉన్నతాధికారులతోను, జోనల్ కమిషనర్లతోను మాట్లాడుతూ డయల్ యువర్ మేయర్, స్పందనలో స్వీకరించిన ఫిర్యాదులను 03 రోజులలో పరిష్కరించేందుకుగాను తగు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు ఎ.వి.రమణి, డా. వి. సన్యాసి రావు, డి.సి.(ఆర్) నల్లనయ్య, ప్రధాన వైద్యాధికారి డా. కె.ఎస్.ఎల్.జి.



శాస్త్రి, చీఫ్ సిటీ ప్లానర్ విద్యుల్లత, ఎ.డి.హెచ్. ఎం. దామోదర రావు, యు.సి.డి.(పి.డి.) వై. శ్రీనివాస రావు, డి.సి.పి. నరేంద్ర రెడ్డి, డి.పి.ఓ. చంద్రిక, పర్యవేక్షక ఇంజినీర్లు వినయ్ కుమార్, కె.వి.ఎన్.రవి, గణేష్ బాబు, రాజా రావు, వేణు గోపాల్, శివ ప్రసాద్ రాజు, శ్యాంసన్ రాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మహిళా భద్రతకు కఠిన చట్టాలు అమలు

**- అపరిచిత వ్యక్తులతో పరిచయాలు ముప్పు తెస్తున్నాయి - ఐసిసి కమిటీలు ప్రభావవంతంగా పనిచేయాల్సి ఉంది**

**- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ**




ఆంధ్రాయూనివర్శిటీ : రాష్ట్రంలో మహిళా బధ్రతకు కఠిన చట్టాలు అమలవుతున్నాయని రాష్ట్ర మహిళా కమీషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ అన్నారు. సోమవారం ఉదయం ఏయూ ప్లాటినం జూబ్లీ సమావేశ మందిరంలో ఏయూ అనుబంధ కళాశలల్లో మహిళల వేధింపుల నియంత్రణకు పనిచేస్తున్న అంతర్గత కమిటీ(ఐసిసి) సభ్యులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాశాల స్థాయిలో ఏర్పాటు చేసిన అంతర్గత ఫిద్యారుల కమిటీ ప్రభావవంతంగా పనిచేయాలని సూచించారు. సమస్య తీవ్రతను, బాధితుల మనోవేదనను తెలుసుకోవాలన్నారు. యువత మహిళలపై అనుచిత దాడులకు దిగుతూ తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. ఇటీవల కాలంలో జరిగిన సంఘటనలు పరిశీలిస్తే సామాజిక మాధ్యమాలలో పరిచయమైన అపరిచిత వ్యక్తుల కారణంగా మహిళలు దాడుల ఇబ్బందులు పడ్డారన్నారు. ఇటువంటి సామాజిక మాధ్యమాలలో అపరిచిత వ్యక్తుల పరిచయాలు ఎంతమాత్రం శ్రేయస్కరం కాదనే విషయాన్ని గమనించాలని సూచించారు. మహిళల రక్షణ బాధ్యతను విద్యాసంస్థలు స్వీకరించాలని, విద్యార్థులకు కౌన్సెలింగ్ అందించాలన్నారు. సాధారణ మహిళలకు సైతం సమాన హక్కులను కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం నేడు పనిచేస్తోందన్నారు. బహిరంగ ప్రదేశాలలో పనిచేసే మహిళలకు మరింత రక్షణ, బధ్రత ఎంతో అవసరమన్నారు. మహిళలు ఇంటి నుంచి సైతం వేధింపులను ఎదుర్కోవడం బాధిస్తోందన్నారు. ఇటువంటి పరిస్థితలో మార్పు రావడం ఎంతో అవసరమన్నారు. ఈ సందర్భంగా ఏయూ మహిళా అధ్యయన కేంద్రం తయారు చేసిన రెండు పోస్టర్లను వాసిరెడ్డి పద్మ విడుదల చేశారు.

వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ వర్సిటీలో మహిళల బధ్రతకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. వేధింపుల ఫలితంగా మహిళల మానసిక ఆరోగ్యం, ప్రగతి మందగిస్తుందన్నారు. కార్పొరేట్ సంస్థల్లో సైతం మహిళలపై లైంగిక వేధింపులు దర్శనమిస్తున్నాయన్నారు. విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పిస్తూ కళాశాలలు, హాస్టల్స్‌లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. విశ్వవిద్యాలయంలో త్వరలో ఆన్‌లైన్ విధానంలో ఫిర్యాదులను స్వీకరించే వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలో దిశ చట్టం అమలు చేయడం ఎంతో చారిత్రాత్మకమన్నారు. సంఘటన జరగడం కంటే సంఘటన జరగకుండా నిలువరించడం ప్రధానమన్నారు. మహిళా కమిషన్ సభ్యురాలు కె.జయలక్ష్మి మాట్లాడుతూ బాధితులకు కవచంగా ఐసిసి నిలవాలని సూచించారు. చట్టాలపై అవగాహన కల్పించే బాధ్యత ఐసిసి సభ్యులు స్వీకరించాలని కోరారు. మహిళా కమీషన్ డైరెక్టర్ రావూరి సూయిజ్ మాట్లాడుతూ పోష్ చట్టం ఏర్పాటు, ఆవశ్యకత, ప్రాధాన్యతలను వివరించారు. ఏయూ మహిళా అధ్యయన కేంద్రం సంచాలకులు డాక్టర్ పి.ఉష, ఐసిడిఎస్ పిడి సీతామహాలక్ష్మి తదితరులు ప్రసంగించారు. అనంతరం అతిధులను నిర్వాహకులు సత్కరించారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు ఆచార్య టి.శోభశ్రీ, డాక్టర్ క్రిష్ణమంజరి పవార్, డీన్ టి.షారోన్ రాజు, మహిళా నాయకురాలు పి.రమణి కుమారి, న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.సుమిత్ర, వర్సిటీ ఆచార్యులు, కళాశాలల ప్రతినిధులు, ఐసిసి కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకుంటున్న సీఎం జగన్ రుణం తీర్చుకోలేనిది

## అగ్రి గోల్డ్ బాదితులు 300మంది మరణానికి మాజీ సీఎం చంద్రబాబు కారణం

**- నెడ్ క్యాప్ చైర్మన్, ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె.కె రాజు**



సీతమ్మధార : రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు పది రూపాయలు నుండి వందల రూపాయల వరకు కష్టపడి సంపాదించుకున్న దానిని అగ్రిగోల్డ్ అనే సంస్థలో దాచుకుంటే అగ్రిగోల్డ్ డైరెక్టర్లు, యాజమాన్యం ప్రజలను మోసం చేసి కొన్ని వేలకోట్ల రూపాయలు తమ స్వార్ధ ప్రయేజనాల కోసం దుర్వినియోగం చేసిన విషయం విదితమే అయితే అప్పటి టిడిపి ప్రభుత్వం అదికారంలో ఉండి అయా ఆస్థులను దాచుకోని దోచుకుందామని సతవిదాల ప్రయత్నించారు. అగ్రి గోల్డ్ బాదితులు 300మంది మరణానికి అప్పటి ముఖ్యమంత్రి, టీడీపీ నాయకుడు చంద్రబాబు నాయడే ప్రధాన కారణం అని రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు ఘాటు విమర్శలు చేశారు. అగ్రి గోల్డ్ బాదితుల కు తీవ్ర అన్యాయం చేసింది మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబే అంటూ దుయ్యబట్టారు. సుజనా చౌదరి, లోకేష్, మురళీ మోహన్ కోటరీగా ఏర్పడి అమరావతిలో అగ్రి గోల్డ్ ఆస్తులు దోచేయడానికే ప్లాన్ చేశారని ఆరోపించారు.

ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆధ్వర్యంలో అగ్రిగోల్డ్ బాదితుల కు దశల వారీగా న్యాయం చేస్తున్నామన్నారు. ఇప్పటి కే పది వేల లోపు డిపాజిట్ చేసిన 3 లక్షల 40 వేల మందికి 240 కోట్లు రూపాయలు నగదు జమ చేయడం జరిగింది అని, ఈ విడతలో ఇరవై వేలు లోపు డిపాజిట్ చేసిన వారికి నగదు అందజేస్తున్నట్లు తెలిపారు. అగ్రి గోల్డ్ బాదితుల కు బడ్జెట్ లో 1150కోట్లు కేటాయించడం జరిగింది అన్నారు. అగ్రి గోల్డ్ సంస్థ భూములు లో టిడ్కో గృహాలు నిర్మాణం చేసి అర్హులైన బాదితుల కు అందజేయనున్నట్లు తెలిపారు

అని నెడ్ క్యాప్ చైర్మన్ మరియు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు పేర్కొన్నారు. సోమవారం సీతమ్మదార తన కార్యాలయంలో ఎర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ మాట తప్పను మడమ తిప్పను అని చెప్పి వాటిని తూచ తప్పక అమలు చేసిన వారు ఎవరైనా ఉన్నారు అంటే అది రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి కే అమాట దక్కుతుందని తెలియజేసారు.

అగ్రిగోల్డ్ బాదితులు అత్మ హత్యలు చేసుకుంటే చేతులు ఎత్తేసి అయా ఆస్థులను దోచుకునేందుకు చంద్రబాబు నాయుడు తనయుడు నారా లోకేష్ సతవిదాల ప్రయత్నం చేశారని అయితే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి వచ్చిన తరువాత మాట తప్పక నీతి నిజాయితీ చిత్తశుద్ధితో పేదల కళలను సాకారం చేసి వారి కల్లలో ఆనందాన్ని నింపి వారికి రావలసిన డబ్బును ప్రభుత్వమే ఇవ్వడం గొప్ప విషయమని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బానాల శ్రీనివాస్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు,కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు,యస్.పద్మా రెడ్డి, ఆళ్ళ లీలావతి, పి.ఉషశ్రీ,కె.కామేశ్వరి, మాజీ కార్పొరేటర్ బాక్సర్ రాజు, పైడి రమణ, పోతు సత్యనారాయణ,కె.పి రత్నాకర్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS ., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com